

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం 19 జూలై 2025
వైఎస్ఆర్ కడప
పేజీలు - 08




# 60 మందికి పైగా విచారణ

- ఐదు రోజులుగా వీడని వైష్ణవీ హత్య మిస్టరీ
- విద్యార్థినీ తల్లిదండ్రులను మరోసారి ప్రశ్నించిన పోలీసులు
- సోదరుడు సురేంద్ర మరో వ్యక్తి కొండన్న విచారణ
- పోస్టుమార్టం నివేదికలో సంచలన విషయాలు
- సుఫారీ కిల్లర్స్ పనేనా? మల్లగుల్లాలు పడుతున్న పోలీసులు

ఎక్కడో చేశారా?..

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

గండికోట ఇంటర్ విద్యార్థిని హత్య కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగు..తోంది. హత్య కేసు ఇంకా మిస్టరీగానే ఉంది. విద్యార్థిని తల్లిదండ్రులు, సోదరుడు సురేంద్ర, మరో వ్యక్తి కొండన్నను పోలీసులు విచారించి పంపించారు. సాంకేతిక ఆధారాల కోసం దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థినిని బాగా హింసించి చంపారని నిర్ధరించారు. పోస్టుమార్టం నివేదికలో విస్తుగొలిపే విషయాలు వెల్లడయ్యాయి. అంతదారుణంగా చంపారంటే సుఫారీ కిల్లర్స్ లేకా అల్లరి మూకలై ఉండవచ్చు. గండికోట రంగనాయక స్వామి ఆలయం వద్ద కాలేజీ బ్యాగు లభ్యం కాగా.. మరోచోట మృతదేహం కనిపించడంపై పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒకచోట చంపి మరోచోట పడేశారని భావిస్తున్నారు. ఈనెల 14న గండికోటకు వచ్చిన అందరిని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే 60 మందికిపైగా విచారించినట్లు తెలుస్తోంది. పోలీసులు మరోసారి సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. పోలీసులు నోరుమెదపడం లేదు. విచారణకు మరింత గడువు పడుతుందని చెప్పి జారుకుంటున్నారు. ఈహత్యపై రోజురోజుకు టెన్షన్ పెరుగుతోంది. మిగతా 2పేజీలో

## ప్రజల నుండి వచ్చే వినతులను అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలి

ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

వార్త 8వ పేజీలో

## ఎస్సార్ 1 డ్యామ్‌లోకి కృష్ణా జలాలు

వార్త 2వ పేజీలో

## అనుమతి లేని లేఔట్లలో ప్రజలు ఎవరు ప్లాట్లు కొనవద్దు

పులివెందుల పురపాలక కమిషనర్ రాముడు

8లో




## స్వచ్ఛ సర్వేక్షన్ ఫలితాల్లో కడపకు మూడవ స్థానం

కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి



8లో

## ఆర్టీపీపిలో క్వార్టర్స్ కోసం రెండు యూనియన్ల మధ్య కోల్డ్ వార్

వార్త 2వ పేజీలో







# 60 మందికిపైగా.. విచారణ

(మొదటి పేజీ తరువాయి)

గండికోటలో హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని కేసును ఛేదించడానికి పోలీసులు నానాతంటాలు పడుతున్నారు. సాంకేతిక ఆధారాలు సేకరించడానికి గండికోటలో హత్య జరిగిన ప్రాంతంలో పోలీసు బృందం ఆధారాల సేకరణలో నిమగ్నమైంది. బుధవారం గండికోటకు వచ్చిన కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఒక ఆధారం లభించిందనీ సాయంత్రానికి కేసు ఛేదిస్తామని చెప్పినా దాని నిర్ధారణ కోసం ఇప్పటికి కూడా పోలీసులు తర్జన భర్జన పడుతున్నారు. క్షుణ్ణంగా సీసీటీవీ దృశ్యాలను అధ్యయనం చేస్తున్నారు. డాగ్ స్క్వాడ్, పోస్టుమార్టం నివేదికను దగ్గర పెట్టుకొని పలువురు అనుమానితులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే 60 మందికి పైగా అనుమానితులను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. మొదట అనుమానితుడు లోకేశ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు మరోసారి అతని ద్వారా వివరాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. హత్యలో అతని ప్రమేయం లేకపోయినా అతని అల్లరి గ్యాంగ్ ఏమైనా ఈ ఘాతుకానికి పాల్పడిందా అనే కోణంలో ఆరా తీస్తున్నారు. పరువు కోసం అమ్మాయి కుటుంబ సభ్యులు ఏమైనా హత్య చేశారని కోణంలో కూడా తల్లిదండ్రులును ప్రశ్నించారు. తప్పుచేస్తే మందలిస్తాము తప్ప.. తామెందుకు తమ బిడ్డను చంపుకుంటామన్న తల్లిదండ్రులు వాదిస్తున్నారు. మృతురాలి సోదరుడు సురేంద్ర, మరోవ్యక్తి కొండన్నను ప్రత్యేకంగా విచారించారు. ఇవి కాకుండా సుఫారీ గ్యాంగ్ కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది. గండికోటకు ఈనెల 14న సోమవారం పర్యాటకులు ఎవరెవరు వచ్చారు అనే దాని పైన వివరాల సేకరించి అనుమానితుల్ని ప్రశ్నిస్తున్నారు. చిన్న ఆధారం లభించినా దాన్ని నిర్ధారించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కేసు కొలిక్కి తీసుకురావడానికి మల్లగుల్లాలు పడుతున్నారు. ఈ కేసును ఛేదించడానికి సాంకేతిక బృందం నిరంతరం శ్రమిస్తోందని పోలీసు వర్గాలు అంటున్నాయి. అయినా ఈ ఘాతుకానికి కారణాలు తెలియడం లేదు. ఈ కేసులో చిక్కుముడులు విప్పేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

**అనేక అనుమానాలు?..**

ఇంటర్మీడియట్ విద్యార్థిని పోస్టుమార్టం నివేదికలో విస్తుగొలిపే సంచలన విషయాలు వెలుగుచూశాయి. పోలీసులకు యువతి మృతదేహం లభ్యమైనప్పుడు ఆమె ఒంటిపై ఎలాంటి దుస్తులు లేవు. శరీరంపై పలుచోట్ల, భుజంపై రెండుచోట్ల పెద్దగా కమిలిన గాయాలున్నాయి. ముక్కు పగిలిపోయి రక్తం కారినట్లు తెలుస్తోంది. అరికాళ్లు కమిలిపోయి ఉన్నాయి. కాలేయం పగిలిపోయిందని రిపోర్టులో తేలింది. నిందితులు పిడిగుద్దులు కురిపించి, రాళ్ళు, కర్రలతో దాడి చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఒకరు.. ఇద్దరు అంత దారుణంగా హింసించి హత్య చేసే అవకాశం లేదు. ఇవన్ని చూస్తే.. సూఫారీ కిల్లర్స్ ద్వారానే ఈ హత్య చేయించినట్లు తెలుస్తోంది. ఈ హత్యవెనుక ఉన్నదెవరు?.. ఎంత మంది పాల్గొన్నారు? వంటివాటిపై పోలీసులు ఒక నిర్ధారణకు రాలేకున్నారు. శుక్రవారం కూడా విచారణ సాగింది. ప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్‌లో విద్యార్థినీ కుటుంబసభ్యులతో పాటు మరికొంతమందిని విచారించారు. మరో బృందం ఘటనాస్థలానికి వెళ్ళి మరోసారి ఆధారాల సేకరణ, సీసీ కెమెరాల పరిశీలన చేసినట్లు తెలుస్తోంది. మృతురాలి చెవి కమ్మ కూడా కనిపించకపోవడంతో దానికోసం పోలీసులు విస్తృతంగా పరిశీలిస్తున్నారు. వీలైనంత త్వరగా కేసులోని చిక్కుముడులు విప్పాలని పోలీస్ అధికారులు ప్రయత్నిస్తున్నా ఆ దిశగా విచారణ ముందుకు సాగడం లేదని సమాచారం.

## సుపరి పాలనలో తొలి అడుగు

**ప్రతి అడుగులో అభివృద్ధి.. సంక్షేమం పాలనలో పారదర్శకత**

**యువ నేత ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి ఉద్ఘాటన**



**పెండ్లిమర్రి,మేజర్‌న్యూస్:** సుపరిపాలనే ధ్యేయంగా ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ పగడాల పల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా చర్లోపల్లి సర్పంచ్ ఎస్.పి.జీఆర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వ పాలనలో చంద్రబాబు నాయుడు ముందుచూపుతో రాష్ట్రం దినదినాభివృద్ధి చెందుతుందని, ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలలో కొన్ని నెరవేరాయి ఇంకొన్ని త్వరలో నెరవేరబోతున్నాయని చెప్పటానికి సందేహం లేదని, కూటమి ప్రభుత్వ పాలనలో పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, రేషన్ కార్డులు, టిడ్కో ఇల్లు మొదలగునవి తాము చేసిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు జగన్ చేసిన విధ్వంస పాలన గురించి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎలా గాడిలో పెట్టాలో అనే ఆలోచనపై చంద్రబాబు తీవ్రంగా కృషి చేస్తున్నారని ఏడాది పాలనలో సాధించిన ప్రగతిని ఆయన వివరించారు. ముఖ్యంగా అక్కడికి తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన ప్రజలతో మమేకమై అక్కడున్న అధికారులతో సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రజలను ఆప్యాయతతో పలకరించాలని మీ భాగస్వామ్యం సుపరిపాలన సాగించే ప్రభుత్వానికి ఎంతో అవసరమని తద్వారా ప్రజలకు ప్రభుత్వాలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగన్మోహన్ రెడ్డి, తహసిల్దార్ అనురాధ, ఉపాధి ఏపీఓ ఓబులమ్మ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, సీఐ చల్లని దొర పోలీస్ సిబ్బంది మండలానికి చెందిన నాయకుల కిషోర్ రెడ్డి,, అన్నమయ్య, శ్రీనివాసులు రెడ్డి, పొలతల మాజీ చైర్మన్ విశ్వనాథరెడ్డి పెండ్లిమర్రి సాంబశివారెడ్డి, వెల్లటూరు సాంబశివారెడ్డి, రాఘవేంద్ర, గోపులాపురం వెంకట్రామిరెడ్డి, రెడ్డిపల్లె వడ్డేమాన్ శివారెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు ఎరికల్ రెడ్డి, చౌటపల్లి రాజశేఖర్ రెడ్డి, గొందిపల్లి రమణారెడ్డి, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

## కేశవాపురంలో సుపరి పాలనలో తొలి అడుగు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** మండలంలోని ముడుమాల పంచాయితీలో కేశవాపురం గ్రామంలో సర్పంచ్ వేమిరెడ్డి ముని రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో నిర్వహించారు. సందర్భంగా ఆయన తెలుగుదేశం నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు.

## చెత్త ట్రాక్టర్లను తొలగించాలి

**పంచాయతీ ఈఓకు వినతిపత్రం**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక ఉర్దూ పాఠశాలల వద్ద గ్రామ పంచాయతీకి సంబంధించిన చెత్త ట్రాక్టర్లను తొలగించాలని ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా కో ఆర్డినేటర్ రహంతుల్లా డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దాదాపీర్ తో కలిసి పంచాయతీ ఇఓకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల చెత్త ఎత్తే ట్రాక్టర్లను నిలబెట్టడం వల్ల వచ్చే విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వాపోయారు. దీంతో పాటు వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని, వీటిపై దృష్టి సారించాలని కోరారు. రానున్న వర్ష కాల దృశ్య మురికి కాలువల శుభ్రత, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆప్ నాయకులు పాల్గొన్నారు.

## బెల్టు షాపులపై దాడులు : 30 బాటిల్ పట్టువేత

**పులివెందుల రూరల్ సీఐ ఎన్.వి.రమణ**



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలో పులివెందుల రూరల్ సీఐ, ఎన్.వి, రమణ ఆదేశాల మేరకు లింగాల హెడ్ కానిస్టేబుల్ రాజు, రైటర్, వారి సిబ్బందిని పంపించామన్నారు. రూరల్ సీఐ ఎన్.వి రమణ మాట్లాడుతూ కోమన్నోతల మరియు మురారి చింతల గ్రామాలలో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు. మురారితల గ్రామంలో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించగా పులిమర్ధి, చిన్న కుల్లాయప్ప(56) బెంగళూరు విస్కీ 15 కోటర్ బాటిళ్లు, పట్టుకున్నామన్నారు. అలాగే కోమన్నోతల గ్రామంలో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించగా వీరపనేని లింగమూర్తి(67) చాట్ విస్కీ 14, బాటిళ్లు,దొరికినట్టు వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్కు పంపిస్తామని పులివెందల రూరల్ సీఐ న్ వి,రమణ తెలిపారు. అలాగే లింగాల మండల వ్యాప్తంగా ప్రతి పల్లెలోనూ బెల్టు షాపులపై దాడులు నిర్వహిస్తామని అలాగే గంజాయి, కార్డ్స్, నక్క ముట్టి, మట్కా, ఇలాంటివి ఆడి పట్టుబడితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మద్యం బహిరంగ ప్రదేశాలలో స్కూల్‌ల వద్ద గాని, టెంపుల్ వద్ద గాని,తాగి పట్టుబడ్డ వారిపై కూడా కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

## సొసైటీ చైర్మన్ గా నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న - లేబాక నాగేశ్వర్ రెడ్డి..



**వల్లూరు మేజర్‌న్యూస్:** వల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిసి ఎస్) చైర్మన్‌గా లేబాక నాగేశ్వర్ రెడ్డి నేడు అధి కారికంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. వల్లూరు సొసైటీ బ్యాంక్ ఆవరణంలో మధ్యా హ్నం మూడు గంటలకు నిర్వహించ నున్నారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, కమలా పురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి హాజరుకానున్నారు,పుత్తా ఆశీస్సు లతో జరగనున్న ప్రమాణ స్వీకారానికి టీడీపీ నాయ కులు,మండల ప్రజలు, గ్రామస్తులు, సంబంధిత అధికారులు పాల్గొనాలని నాగేశ్వర్ రెడ్డి కోరారు..

## టీడీపి సుపరిపాలన ఏడాది పూర్తి కార్యక్రమం విజయవంతం



**కలసపాడు, మేజర్‌న్యూస్:** సుపరిపాలనకు ఏడాది తొలి అడుగు ప్రోగ్రాం కలసపాడు మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కొత్తపల్లి స్వామి రంగారెడ్డి గ్రామప్రజాలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన లో చేసిన ప్రజా సంక్షేమ పథకాల పై ప్రజలకు వివరిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకొంటూ ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే కార్యకర్తల కృషి ఫలిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కలసపాడు నీటిసంఘము ప్రసిడెంట్ చిన్న రంగారెడ్డి,నీటి సంఘము మాజీ ప్రసిడెంట్ రామసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ బాలవేంకటారెడ్డి,అధిబోన గురయ్య తదితరులు పాల్గొన్నారు.

## గండికోట వైష్ణవి హత్యపై నిష్పక్షపాతంగావిచారణ చేపట్టాలి

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** గండికోటలో జరిగిన వైష్ణవి హత్యపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డీ. యం ఓబులేసు యాదవ్, గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక సీమ కన్వీనర్ కారు ఆంజనేయులు, బిఎస్పి జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప, రాయలసీమ ఎస్సీ ఎస్టీ ఉమెన్ రైట్స్ కన్వీనర్ జే. వి. రమణ, సి పి ఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల ఓబయ్య, చేర్చుకోండి ఎంఆర్ పీ జాతీయ అధ్యక్షులు సంగటి మనోహర్, బాబు దగ్గరికి వచ్చాము ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు యస్. రామాంజనేయులు, యస్. సుబ్బరాజు, హేతువాద సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి ఆర్ ప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ అంజి,అల్ ఇండియా బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు జగన్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు జి నాగరాజు, ఐసా జిల్లా కార్యదర్శి ప్రసన్న,లాయన్ ఎన్ సి యాదవ్, లోకసత్తా పార్టీ అధ్యక్షులు దేవర కృష్ణ, రసూల్,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వేదిక రాష్ట్ర కన్వీనర్ నాగరాజు మాట్లాడుతూ కడప జిల్లా గండికోట పర్యాటక కేంద్రంలో గత ఐదు రోజుల క్రితం ఇంటర్ చదువుతున్న విద్యార్థిని వైష్ణవి మర్డర్ పై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు ఇప్పటివరకు ఈ ఘటన పైన పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టలని పోస్టుమార్టం రిపోర్టు బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు ఘటన జరిగే ఐదు రోజులు పూర్తయిన ఇప్పటివరకు వాస్తవాలను ప్రకటించకపోవడంలో రాజకీయ జోక్యం ఏమైనా ఉందా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు కడప జిల్లాలో కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత అనేక ఘటనల చోటుచేసుకున్నాయని మండిపడ్డారు హెూంమంత్రి ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి దోషులను ఉరి తీయాలని డిమాండ్ చేశారు ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు వైష్ణవి మర్డర్ పై పూర్తిస్థాయి విచారణ జరిపి దోషులను శిక్షించాలని కోరారు.

## లారీ బోల్తా ఇరువురు మృతి



**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** ముద్దనూరు మండలంలోని ఓబులాపురం -గంగాదేవి పల్లె సమీపంలో లారీ బోల్తా పడడంతో డ్రైవరు, క్లీనరు అక్కడికక్కడే మృతి చెందినట్లు ముద్దనూరు ఎస్సై మైనుద్దీన్ తెలిపారు. పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బళ్లారి నుంచి చెన్నైకి వెళ్తున్న లారీ ముద్దనూరు మండలంలోని ఓబులాపురం- గంగాదేవి పల్లె సమీపానికి రాగానే అదుపుతప్పి బోల్తాపడగా డ్రైవరు క్లీనరు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై మైనుద్దీన్ తెలిపారు. మృతులు ఇరువురు బళ్లారికి చెందినవారుగా తెలిపారు. లారీ ఓనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ కనుమ పోలేరమ్మ తల్లి రథోత్సవం

### ప్రతి మంగళవారం శుక్రవారం ఆదివారం ఊరేగింపు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్య క్షేత్రమైన బ్రహ్మం గారిమఠంలో శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి మంగళవారం, శుక్రవారం, ఆదివారం రోజున శ్రీ అమ్మవారి గుడి చుట్టూ శ్రీ కనుమ పోలేరమ్మ తల్లిని ఊరేగింపుగా రథోత్సవం నిర్వహిస్తారు. శుక్రవారం ఉభయ దాతలు వనపర్తి పామపురం భక్త బృందం నిర్వహించినట్లు. శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమంలో పూజా రులు పవన్ స్వామి, మిధునం స్వామి ఉన్నారు.

## స్మశాన వాటిక సమస్యను పరిష్కారిస్తాం

### తహసిల్దార్ శ్రీవాణి..




**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని దుగ్గాయపల్లి వీవర్స్ కాలనీ ప్రజల స్మశాన వాటిక సమస్యకు పరిష్కారం చూపిస్తాను అని తహసిల్దార్ శ్రీవాణి హామీ ఇచ్చారు. శుక్రవారం దుగ్గాయపల్లి స్మశాన వాటికను తహసిల్దార్ రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఇటీవల స్మశాన వాటికను అటవీ శాఖ అధికారులు తమది అంటూ కంచె వేశారు. దీంతో తమ గ్రామా ప్రజలకు అంతిమయాత్రకు కూడా అవకాశం లేదంటూ ప్రజలు తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రం సమర్పించారు. స్పందించిన తహసిల్దార్ శ్రీవాణి జిల్లా స్థాయి రెవెన్యూ, అటవీశాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. తహసిల్దార్ హామీతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ సందీప్, సర్వేయర్ మహేష్, వీఆర్వో సుబ్బరాయుడు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి వివిధ రకాల అభిషేకాలు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల పురపాలక సంఘ పరిధిలో శాంతినగర్ కాలనీలో వెలసిన శ్రీ ఏరువాక గంగమ్మ తల్లి అమ్మవారి కి వివిధ రకాల పూజలు అభిషేకాలు ఘనంగా జరిగాయి శుక్రవారం ఆషాడ మాసం సందర్భంగా సూర్య ట్రాన్స్పోర్ట్ అధినేత సానేపల్లి వెంకట ప్రసాద్ రెడ్డి దంపతులు కలిసి అమ్మవారివి పల్లకి సేవ పాల్గొని వివిధ రకాల పూజలు అభిషేకాలు నిర్వహించారు. శ్రీ ఏరువాక గంగమ్మ తల్లి దేవాలయ సేవాసమితి ఆధ్వర్యంలో నిత్యం అమ్మవారు పూజా కార్యక్రమాలు అందుకుంటున్నారు. అందులో భాగంగానే ఆషాడ మాసం పురస్కరించుకొని పెద్ద ఎత్తున అభిషేకాలు నిర్వహించారు. ఈరోజు అమ్మవారికి గాజులు అలంకరణ నిర్వహించారు.

# మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం

### టిడిపి వైఫల్యాలను ప్రతి ఇంటికి తెలపాలి - రాష్ట్రంలో ప్రతి చోట రెడ్ బుక్ పరిపాలన సాగుతుంది.
### వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలే టార్గెట్ చేస్తున్న కూటమి ప్రభుత్వం.
### ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి.



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని చిత్త గ్రాండ్ పోర్టు నందు శుక్రవారం పోరుమామిళ్ల మండల వైఎస్ఆర్సిపి విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ సీఎం భాష అధ్యక్షత వహించారు. మొదట వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్సిపి కడప జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి హాజరయ్యారు. బాబు షూరిటీమోసం గ్యారెంటీ క్యూర్ కోడ్ విడుదల చేశారు. అనంతరం ఆయన చంద్రబాబు మేనిఫెస్టో గుర్తుకు తెస్తూ గడిచిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వ పరిపాలన గురించి తెలిపారు. ఇంట్లో చదువుకున్న ప్రతి పిల్లవాడికి తల్లికి వందనం పథకం వర్తిస్తుందని చెప్పి పూర్తిస్థాయిలో అందరికీ ఈ పథకాన్ని వర్తింప చేయలేదు మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తానని చెప్పడం జరిగిందని వారి కథలలో డబ్బులు జమ కావడం లేదని తెలిపారు ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తానని చెప్పారని ఇంతవరకు స్థితి గతి లేదన్నారు. ప్రతి మహిళకు సంవత్సరానికి 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఎగనామం పెట్టారని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలే టార్గెట్ చేసుకొని రెడ్ బుక్ పరిపాలన సాగుతుందన్నారుపోలీసులను అడ్డుపెట్టుకొని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. అక్రమ కేసులకు ఎవరు భయపడొద్దు అని ఆయన భరోసా ఇచ్చారు టిడిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరిగి తెలియజేయాలి ఎన్నికల హామీలను 100% అమలుచేసిన ఘనత కేవలం వైయస్ జగన్మోహన్ రెడ్డికే చెందుతుందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఏదైనా ఒక మాట చెప్తే దానిని కచ్చితంగా చేసి చూపిస్తారన్నారు. జగన్ మోహన్ రెడ్డి పరిపాలన1.0 లో మాదిరి కాకుండా 2.0 లో అందుకు భిన్నంగా ఉంటుందని తెలిపారు. జగన్ 2.0 లో కార్యకర్తలకు సముచితమైన గౌరవం ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ వై ఎస్ ఆర్ సి పి నాయకులు కార్యకర్తలు కలిసి కష్టపడి పనిచేసి 2029లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి లాంటి గొప్ప నాయకున్ని మనం కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు. అలాగే ఎమ్మెల్యే డాక్టర్ సుధా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మాజీ మంత్రులు మహిళలు అని కూడా చూడకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరు చాలా బాధాకరంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డి మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాజీ కార్పొరేషన్ చైర్మన్ పులి సునీల్ కుమార్, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ దేశాయి శారదమ్మ రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి రాళ్లపల్లి నరసింహులు రాజీవ్ భాషా ఎంపీటీసీలు సర్పంచులు వార్డు మెంబర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుద్ధ బైబిల్ గ్రంథాన్నిను కాల్చడం దారుణం

### ఖండించిన పాస్టర్ మహేష్



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని కృపా కాలనీ నందు న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో చర్చి నందు వివిధ క్రైస్తవ సంఘాల పాస్టర్లు సమావేశమై ఉభయ తెలుగు రాష్ట్రమైన ఇల్లందు ప్రాంతంలో కొందరు మతోన్మాదులు పరిశుద్ధ బైబిళ్ళ ను కాల్చడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్ మాట్లాడుతూ మత స్వేచ్ఛ ఉండే భారతదేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా దైవ గ్రంథాలను కాల్చడం చాల దారుణం అన్నారు.ఈ సంఘటన క్రైస్తవుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉందన్నారు . ఉభయ తెలుగు రాష్ట్రాల పాలకులు చూసి చూడనట్లు మిగిలిపోతే మత విద్వేషాలకు దారి తీస్తాయని హెచ్చరించారు.ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలీస్ యంత్రాంగం స్పందిస్తూ క్రైస్తవులు ఎంతో పవిత్రంగా భావించే పరిశుద్ధ గ్రంథాలను కాల్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఎలాంటి మత గ్రంథాల జోలికి పోకుండా మత స్వేచ్ఛను కాపాడుకునే విధంగా అందరూ కలిసికట్టుగా ఉండేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖ దైవజనులు ఆర్.అశోక్ కుమార్, థామస్, పి.రవితేజ, జకరయ్య సంఘ పెద్దలు ప్రకాశ్, సిస్టర్ శాంతమ్మ అనేకమంది సేవకులు హాజరై బైబిళ్ళ ను కాల్చిన సంఘటనను ఖండించారు. వారు మార్పు కొరకు, ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా శాంతి సమాజం కొరకు ప్రార్థనలు చేశారు.

## పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలి

### అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు అవసరమయ్యే రసాయన ఎరువులను కేంద్ర ప్రభుత్వం రసాయన ఎరువుల ధరలు అమాంతంగా పెంచడం అన్యాయం, అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఒక వైపు వర్షాలు పడక, గిట్టుబాటు ధర లభించక, అన్న దాత సుఖీ భవ పథకం, పీఎం కిసాన్ పథకం అమలు కాక రైతులు లబోదిబో అంటుంటే గోరు చుట్టు మీద రోకటి పోటులా మోడీ ప్రభుత్వం రసాయన ఎరువుల ధరలు అమాంతంగా, భారీగా పెంచిందన్నారు. 50 కేజీల పొటాష్ పాత ధర రూ. 1535 కాగా కొత్త ధర రూ 1800. అనగా బస్తా మీద రూ 265 పెరిగిందన్నారు. 20:20 పాత ధర రూ. 1300 కాగా కొత్త ధర రూ 1375. అనగా బస్తా మీద రూ. 75 పెరిగిందన్నారు.24:24 పాత ధర రూ 1800 కాగా కొత్త ధర రూ 1900.అనగా బస్తా మీద రూ 100 పెరిగిందన్నారు. ఇలాగా అన్ని రకాల ఎరువుల ధరలు పెరిగాయని, మరో వైపు రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందన్నారు. పెంచిన రసాయన ఎరువుల ధరలు ఉపసంహరించుకోవాలని, యూరియా కొరత లేకుండా చూడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు జగన్మోహన్ రెడ్డి తెలిపారు.

## సూపర్ సిక్స్ పథకాల అమలుపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కామనూరు గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి సారథ్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కామానూరు సర్పంచ్ షమీమ్, ఎంపీటీసి పుష్పరాజ్ తదితరులు గ్రామంలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అమలైన తల్లికి వందనం, 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, పెంచిన ఫించన్లు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కాగా కామనూరు గ్రామస్థులు ఈ విషయంలో సంతృప్తిని వ్యక్తం చేయగా వారు మై టిడిపి యాప్‌లో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# నాకు నా కుమారుని భవిష్యత్తుకు భరోసా కల్పించండి

## శ్రీపతి చక్రవర్తి కుటుంబం అన్ని విధాల అన్యాయం జరిగింది - డి.ఎస్.పి కి బ్రాహ్మణ మహిళ వినతి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులకు చెందిన శ్రీపతి చక్రవర్తి కుటుంబం అన్ని విధాల నాకు అన్యాయం చేశారని నా బిడ్డ భవిష్యత్తుకు నాకు భరోసా కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని లావణ్య అనే బ్రాహ్మణ మహిళ పులివెందుల డిఎస్పి మురళి నాయక్ కి వినతిని అందించారు. ఈ సందర్భంగా ఆమె పూర్తి వివరాలు తెలియజేస్తూ కె. లావణ్య అలియాస్ కె. రజని తిరుపతి జిల్లా డోర్ నెంబరు 20-49-515-1316 కోర్లగుంట కు చెందిన, తల్లిదండ్రులు కె. చంద్రశేఖర్, కె. జయశ్రీ నాకు ఆగష్టు 15 2021 వ తేదీన పులివెందులకు చెందిన శ్రీపతి చిన్న బాలుడు కుమారుడు శ్రీపతి చక్రవర్తి తో తిరుపతిలో వివాహం జరిగింది. వివాహం అనంతరము నన్ను నాన భర్త వారి తల్లిదండ్రులు పులివెందులకు తీసుకొచ్చారు. దాదాపు 3 నెలల పాటు కాపురం అన్యనంగా జరిగింది. తరువాత గర్భం దాల్చడము జరిగింది. అప్పటి నుండి నా భర్త నుండి మా అత్త మామ నుండి వేధింపులు మొదలైనాయి. ఈ విషయం నా తల్లిదండ్రులకు తెలియపరచం జరిగింద.ఇ మా తల్లిదండ్రులు వచ్చి నా భర్తతో అత్తమామలతో ప్రాదేయపడి నా కూతురు జీవితాన్ని నాశనం చెయ్యద్దు అని భత్రిమాలి నాకు నచ్చ చెప్పి వెళ్లారు. అప్పటి నుండి నన్ను శారీరకంగా మానసికంగా వేధించడము తీవ్రనరకతను చేశారు. విధి లేని పరిస్థితిలో అర్ధం చేసుకున్న నిండు గర్భిణిగా ఉన్న నన్ను తిరుపతికి తీసుకెళ్లారు. నేను తిరుపతికి వెళ్లినప్పటి నుండ తన బంధుమిత్రుల ద్వారా బెదిరించడం మొదలు పెట్టారు. నా బిడ్డకు జన్మనించి నప్పటి నుండి నీకు పుట్టిన కుమారుడ్ని తీసుకొస్తే చంపుతామని బెదిరించడము మొదలుపెట్టారు.



అప్పటి నుండి భయం భయంగా కాలం గడుపుతున్నాను. నా కుమారుడు పెద్ద వాడైయి కొద్ది నాకు వేధింపులు, బెదిరింపులు ఎక్కవడంతో తన కుమారుడికి అస్తిలో వాటా ఇవ్వవలసి వస్తుందని 2 లేక 3 సార్లు చంపడానికి రేక్కి నిర్వహించారు. ఇదే క్రమములో కొన్ని నెలల క్రితం తనకు తెలియకుండా పులివెందులకు చెందిన మరొక అమ్మాయిని వివాహం జరిగినట్టు నాకు తెలిసింది. ఈ విషయమై నేను ఎన్ని సార్లు ఫోన్ చేసినా సప్పందించలేదు. కావున నాకు న్యాయం చేయాలని ప్రార్థిస్తున్నాను. నా భర్త పులివెందులకు చెందిన కంట చైతన్య తండ్రి కె. రంగనాథన్, కె. పరిమిళ వాళ్ల కూతుర్ని పెళ్లి చేసుకున్నట్లు నాకు తెలిసింది. హిందూ వివాహ చట్టం నాకు విడాకులు ఇవ్వకుండా నాకు నా కుమారుడికి న్యాయం చేయకుండా మరొక వివాహం చేసుకున్న నా భర్త పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను

# 21 లోపు మెరిట్ జాబితాలో అభ్యంతరాలు తెలపాలి

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ల్యాబ్ టెక్నీషియన్,ఫార్మసిస్ట్,ఎఫ్.ఎన్.ఓ, శానిటరీ అటెండర్, టిబి హెల్త్ విజిటర్ పోస్టుల భర్తీకి సంబంధించిన మెరిట్ జాబితా ను డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు. కడప.ఏపి.జిఓవి.ఇన్ వెబ్ సైట్ లో ఉంచినట్లు డిఎంహెచ్ఓ డా.నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సదరు మెరిట్ జాబితా పై అభ్యర్థుల అభ్యంతరాలను జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖాధికారి, కడప కార్యాలయము నందు ఈనెల 21 వ తేది సాయంత్రం 5 గంటల లోపల స్వయంగా అందజేయాలని కోరారు. గడువు తరువాత సమర్పించిన అభ్యంతరాలను ఎట్టి పరిస్థితిలోను ఫైనల్ మెరిట్ జాబితా లోనికి పరిగణించబడవు అని తెలిపారు. అలాగే మెడికల్ ఆఫీసర్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థుల మెరిట్ , సెలక్షన్ జాబితాలను కూడా కడప వెబ్ సైట్ నందు ఉంచామన్నారు. ఎంపికైన అభ్యర్థి ఈనెల 19 వ తేదిన ఉదయం 10.30 గంటలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము, కడప నందు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆయన కోరారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూడు రుణాలు అనే అంశం పైన అవేర్నెస్ కార్యక్రమం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** జన విజ్ఞాన వేదిక అద్వర్యంలో మైదుకూరు మాదన్న మెమోరియల్ స్కూల్ నందు మూడు రుణాలు అనే అంశం పైన ప్రధానోపాధ్యాయురాలు ఏ.సువర్ణ కుమారి ఆధ్వర్యంలో అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.వి. రమణయ్య మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు పిల్లల కోసం తమశక్తిని ధారపోస్తారని చివరకు వారిని వృద్ధాప్యం తరలిస్తారన్నారు. సమాజంలో నైతిక విలువలు లోపించాయని. కానీ పిల్లలు తమ తల్లిదండ్రుల రుణం తీర్చడం అంటే వారిని వృద్ధాశ్రమంలో సక్రమముగా చూడటమే సరైన విధానం అన్నారు. గురువుల ద్వారా విజ్ఞానము పొంది ప్రయోజకులై తిరిగి సమాజానికి విజ్ఞానం అందించినప్పుడే గురు ఋణం తీరుతుందన్నారు. పకృతి వినాశనం జరిగితే భూమి మీద సమస్త జీవులు జీవన వనరులు కోల్పోవాల్సి వస్తుందని. అలాగే అడవులను నాశనం చేయడం వలన మంచు కరిగి సముద్ర మట్టాలు పెరిగి జనాభా నాశనం అవుతుందన్నారు. గాలి, నీరు, భూమి కాలుష్యానికి గురై మానవ జీవనం దుర్భరమైపోతుంది. కావున చెట్లను పెంచి 17 శాతం నుంచి 33 శాతానికి పెరిగినప్పుడే పకృతి వనరులు మానవాళి సుఖసంతోషాలతో జీవిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ .పి ఖాజాహుస్సేన్, స్టేట్ మ్యాజిక్ కన్వీనర్, వై.హరేరామ్, డిస్టిక్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వై.వి.చలమయ్య, డిస్టిక్ సెక్రటరీ పి.ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

# పాతకడప దళితులకు జరిగిన అన్యాయంపై కలిసి పోరాడుదాం రండి

## పాత కడప భూమి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం ఉధృతం చేస్తాం
## ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** పాత కడప దళితులకు జరిగిన అన్యాయంపై వాడ వాడలలో ఉన్న దళిత, గిరిజనులకు వివరించి, వారికి సదస్సులు, సమావేశాలు నిర్వహించి వారిని చైతన్య పరిచె కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్‌సిపి కార్యాలయం నందు. పాత కడప దళితులకు జరిగిన అన్యాయంపై కలసి పోరాడుదాం రండి అనే కరపత్రాన్ని డిజిహెచ్పిఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాత కడప దళితులకు తీరని అన్యాయం జరుగుతుందని, ఈ సమస్య పాత కడప దళితులది ఒక్కరిదే కాదని దళిత జాతి సమస్యగా చూడాలని దళితులు ఏ ప్రాంతంలో ఉన్న వారికి ఇలాంటి సమస్యలు ఎదురవుతూనే ఉన్నాయని వాటెను అధికమించడానికి దళితులలో చైతన్యం అవసరమని దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో, దళిత గిరిజన ప్రాంతాలలో అవగాహన సదస్సులు కల్పిస్తున్నామని అయన తెలిపారు. పాత కడప దళితులకు జరిగిన అన్యాయంపై నేడు ప్రెస్ క్లబ్ నందు రాజకీయ , ప్రజాసంఘా అఖిలపక్ష నేతలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని, అందరి అభిప్రాయాల మేరకు భవిష్యత్తు కార్యక్రమాన్ని




రూపొందిస్తామని, పాత కడప దళితులకు న్యాయం జరిగేంత వరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో, దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వెంకటేష్, మడగలం ప్రసాద్, పాతకడప దళితులు ఓబులేష్, దివాకర్, వెంకటసుబ్బయ్య, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ ప్రవాహిని రథోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..!

## సత్యసాయి సేవా సమితి బద్వేల్ కన్వీనర్ చుండూరు రమణ..

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** శ్రీ సత్య సాయి భగవాన్ 100 సంవత్సరాలజయంతి సన్నోత్సవాల వేడుకల సందర్భంగా బద్వేల్ పట్టణంలో శనివారం సిద్దోటం రోడ్డులోని కోదండ రామస్వామి టెంపుల్ వద్దకు చేరుకుంటుందని సత్యసాయి సేవా సమితి బద్వేల్ కన్వీనర్ చుండూరు రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ ప్రవాహిని రథోత్సవ వాహనం భగవాన్ సత్యసాయి సన్నోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్రంలో ప్రచారంలో భాగంగాబద్వేల్ పట్టణానికి శనివారంచేరుకుంటుందని అనంతరంసిద్దోటం రోడ్ లోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయసమీపంలోని కోదండ రామస్వామి దేవస్థానం నుంచి 3 గంటలనుంచి ప్రధాన అర్వాదారుల వెంబడి సత్యసాయి సేవా సమితి భక్తుల ఆధ్వర్యంలో ప్రేమ ప్రవాహిని రథోత్సవ వాహనాన్ని పురవీధుల గుండా ప్రయాణిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కలిగి స్తుది అన్నారు. సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో నెల్లూరు రోడ్డులోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర దేవస్థానం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అనంతరం మైదుకూరు రోడ్డు లోని శ్రీ కన్యకా పరమేశ్వరి షాపింగ్ కాంప్లెక్స్ నందు స్వామివారి సంకీర్తనలతో భక్తబృందంజు భజన నిర్వహించి న అనంతరం తీర్ధ ప్రసాదాలు అందజేస్తామన్నారు. ప్రేమ ప్రవాహిని రథోత్సవ వాహనాన్ని నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామం వద్ద వరకు చేరుకొని అనంతరం నంద్యాల జిల్లా సేవా సమితి వారికి ఆధ్వర్యంలో ప్రచార రథం కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్య సాయి సేవా సమితి భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అనే సందర్భంగా కోరారు.




# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## విధ్యార్థులకు అవగాహన కల్పించిన సిఐ టి.నరసింహులు




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వీటి గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని వేంపల్లె సీఐ టి.నరసింహులు అన్నారు. శుక్రవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్, యాంటి డ్రగ్స్, యాంటి సోషల్ కార్యకలాపాలపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోన్ కాల్స్, సోషల్ మీడియా, గేమింగ్ యాప్ ల ద్వారా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నట్లు వివరించారు. అలాగే ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని, యాంటీ డ్రగ్స్ నిషేధంపై, యాంటీ సోషల్ కార్యకలాపాలపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. వీటి వల్ల కలిగే దుష్ప్రభావాలను వెల్లడించారు. పట్టుదల, ఆత్మవిశ్వాసంతో చదువులో ముందుకెళ్లాలని, మంచి విజయాలతోనే ఉన్నతమైన స్థాయికి చేరుకోగలమని, వీటి సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శివమునెమ్మ, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరా నిఘాలో విద్యాసంస్థలు

### మహిళల భద్రతకు శక్తి టీములు





**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** కడప నగరంలోని కళాశాలలు, పాఠశాలల సమీపంలో ఆకతాయిల ఆటకట్టించేందుకు జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డ్రోన్ కెమెరాలతో నిఘా పెడుతున్నారు. శుక్రవారం ఉదయం శక్తి టీముల ఆధ్వర్యంలో ఆయా కళాశాలలు, పాఠశాలల వద్ద బాలికలు, మహిళలకు భద్రతపై భరోసా కల్పిస్తూ అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారిపై దృష్టి సారించారు. మహిళలను వేధించే ఆకతాయిలను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు వీలుగా చర్యలు చేపట్టారు. మహిళల భద్రత మరియు శాంతి భద్రతలను కాపాడేందుకు కడప జిల్లా పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సి.ఐ ఎల్లమరాజు, ఎస్.ఐ శాంతమ్మ, 'శక్తి' టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సార్ 1 డ్యామ్ లోకి కృష్ణాజిల్లాలో చేరిక

### - 1250 క్యూసెక్కుల నీరు



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** కర్ణాటక,మహారాష్ట్రలో ఎగువ ప్రాంతలలో కురుస్తున్న వర్షాలకు శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా నిండడంతో శ్రీశైలం నుంచి కృష్ణాజిల్లాలో వెలుగోడు ద్వారా దువ్వూరు మండల పరిధిలోని చల్లబసాయపల్లె గ్రామం సమీపంలోని ఎస్ ఆర్ వన్ డ్యామ్ లోకి కృష్ణా జలాలు చేరాయి. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు డ్యామ్ లోకి నీరు చేరుకోవడం జరిగిందని తెలుగు గంగ ప్రాజెక్టు ఏఈ నాగిరెడ్డి తెలిపారు. డ్యామ్ లోకి 1250 కృషికుల నీరు విడుదల చేసినట్లు తెలిపారు. ఇంకా నీరు పెంచే అవకాశం ఉందని, ఎస్ ఆర్ వన్, ఎస్ ఆర్ నిండిన తరువాత బ్రహ్మాసాగర్ కు నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఎస్ ఆర్ వన్ డ్యామ్ కు నీళ రావడంతో చుట్టుపక్కల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు గంగ డ్యామ్ కు నీళ్లు రావడంతో చుట్టుపక్కల గ్రామాలలో బోర్ బాబులకు పుష్కలంగా నీరు వస్తాయని రైతన్నలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంవత్సరము రెండు కార్లు పంటలు పండించుకోవచ్చని రైతన్నలు అంటున్నారు.

## ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు చీరే సారే పంపిణీ

### పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళ భక్తులు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల పట్టణంలో శాంతినగర్ కాలనీలో వెలసిన శ్రీ ఏరువాక గంగమ్మ తల్లి ఆలయం నుంచి నడి ఊరులో ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి , శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి, శ్రీ అంకమ్మ అమ్మవార్లకు సారే, చీరే పంపిణీ అంగరంగ వైభవంగా ముస్తా ఊరేగింపుతో వెళ్లి పంపిణీ చేశారు. మొదటగా నడి ఊరు రామాలయం నుంచి గంటలకు శ్రీశ్రీశ్రీ ఏరువాక గంగమ్మ టెంపుల్ సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. నడి వూరు రామాలయం నుంచి శ్రీశ్రీశ్రీ ఏరువాక గంగమ్మ అమ్మవారికి సారే చీరే తీసుకెళ్లారు. శ్రీ పెద్దమ్మ తల్లి శ్రీ చౌడేశ్వరి మాత శ్రీ అంకమ్మ తల్లి అమ్మవార్లకు సారె,చిరే పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు

# ఎర్రగుంట్ల పురపాలక సంఘ కార్యాలయ సాల్డ్ వేస్ట్ మేనేజ్మెంట్ కు ఏర్పాట్లు

### - ఎర్రగుంట్ల మున్సిపాలిటీకి డంపింగ్ యార్డ్‌కు గ్రీన్ సిగ్నల్ - సాల్డ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఏర్పాటుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ - స్థల పరిశీలన చేసిన కమిషనర్, తాహసిల్దార్‌లు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల పురపాలక సంఘ కార్యలయం పరిధిలో డంపింగ్ యార్డ్ సమస్య తీవ్రంగా ఉండేది, అయితే మున్సిపాలిటీ గ్రేడ్ పెరిగి పురపాలక సంఘం కార్యలయంగా ఎర్రగుంట్ల మారింది. ఈ తరుణంలో సాల్డ్ వేస్ట్ మేనేజ్మెంట్ కు ఏర్పాటుకు స్థల పరిశీలన చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ శేషఫణి, తాహసిల్దార్ శోభనబాబు లు సంయుక్తంగా వారి కింది స్థాయి అధికారుల, సిబ్బందితో కలిసి పెద్దనపాడు గ్రామంలో ప్రభుత్వ స్థలం ను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శేషఫణి , తాహసిల్దార్ శోభన బాబు లు మాట్లాడుతూ ఎర్రగుంట్ల పురపాలక సంఘ కార్యలయంలోనే తడి, పొడి చెత్త సేకరణ కోసం సాల్డ్ వేస్ట్ మేనేజ్మెంట్ పథకం ఉందన్నారు. ఈ పథకం కింద స్థల పరిశీలన కోసం పెద్దనపాడు గ్రామంలో ప్రభుత్వ స్థలమును పరిశీలించామన్నారు. గతంలో ఈ పెద్దనపాడు గ్రామంలో 4. 91 ఎకరాలు భూమిని, అప్పట్లో ఎర్రగుంట్ల మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ కు ప్రతిపాదనలు పంపించారు, అయితే అప్పుడు ఆ గ్రామస్తులు అడ్డుకొని హైకోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఎర్రగుంట్ల పురపాలక సంఘ కార్యలయంలో సాల్డ్ వేస్ట్ మేనేజ్మెంట్ పథకం ఏర్పాట్లు కోసం ఆ స్థలమును ఉపయోగించుకోవచ్చని హైకోర్టు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు. ఆ మేరకే పెద్దనపాడు గ్రామంలో ఉన్న 4.91 ఎకరాల ప్రభుత్వ భూమిని ఈ రోజు పరిశీలించామన్నారు. ఈ సాల్డ్ వేస్ట్ మేనేజ్మెంట్ పథకం కింద తడి ,పొడి చెత్త సేకరణ కసువు తదితర వాటిని డీకంపోజ్ చేసి ,బయో ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇక్కడ ఈ సాల్డు వేస్ట్ మేనేజ్మెంట్ పథకం ఏర్పాటు వల్ల ఎర్రగుంట్ల పురపాలక సంఘ కార్యాలయం పరిధిలో ఉన్న తడి పొడి చెత్త సేకరణ మొత్తం ఇక్కడికి తీసుకువచ్చి వాటిని మరళ శుద్ధి చేసి ఇతర వాటికి ఉపయోగిం చుకుంటామని వారు తెలియజేశారు. ప్రస్తుతం స్థల పరిశీలన చేసి పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్, ఆర్డీఓ లకు ప్రతిపాదనలు పంపిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి రమణారెడ్డి,మండల సర్వేయర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు జరిమాన,,

### పట్టణ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి



**మైదుకూరు మేజర్‌న్యూస్:** నెంబర్ ప్లేట్లు సరిగా లేని వాహనదారులపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని మైదుకూరు పట్టణ సీఐ కె. రమణారెడ్డి హెచ్చరి ంచారు. శుక్రవారం మైదుకూరలో అయన వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్టాడుతూ కొందరు వాహనదారులు వాహనాల నెంబర్లు ట్యాంపరింగ్ చేస్తున్నారన్నారు. అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. నెంబర్ ప్లేట్లు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఉండేలా చూచుకోవాల్సిన బాధ్యత వాహనదారులపైన ఉందన్నారు. మొత్తం 50 వాహనాల తనిఖీ చేసి ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడి, నెంబర్ ప్లేట్ లేని 20 మోటర్ సైకిలళ్లను పోలీస్ స్టేషన్ తుసుకోచ్చి కొత్త నెంబర్ ప్లేట్ బిగించి జరిమాన విధించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు. అలాగే సరైన పత్రములు లేని వారి పైన కేసులు నమోదు చేశారు. రెండు కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలన కార్యక్రమం విజయవంతం చేయండి

### పురపాలక కమిషనర్ రాముడు



**పులివెందుల మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలన కార్యక్రమం విజయవంతం చేయాలని పురపాలక కమిషనర్ రాముడు పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా పత్రిక ముఖంగా వారు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర" కార్యక్రమములో భాగ ముగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభు త్వం వారి ఆదేశముల ప్రకారం "ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలన" తేది: 19.07.2025 న ఉదయం 09.30 గం.లకు సింగల్ యూస్ ప్లాస్టిక్ ఎస్ యూ పి వాడకాన్ని అరకట్టడం గురించి ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమము పూలంగళ్ళ సర్కిల్ నుండి పాత బస్టాండ్,వై.ఎస్.ఆర్.సర్కిల్ వరకు మునిసిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో నిర్వహించ బడును కావున సదరు కార్యక్రమము నందు పుర ప్రముఖులు మరియు పుర ప్రజలు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయవలసినదిగా పురపాలక కమిషనర్ రాముడు కోరడమైనది.

# వర్షాకాల సీజన్ మొదలైంది

### వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలి - ఆర్ఎంపీల వైద్యుల వద్దకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలి. - ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే దోమలు వ్యాప్తి చెందవు - పాఠశాలకు వెళ్లే పిల్లలు కాచి చల్లార్చిన నీటిని తీసుకువెళ్లాలన్నారు - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** రాబోవు రోజుల్లో వర్షాలు అధికంగా పడే అవకాశం ఉందని వర్షాకాల సీజన్ ప్రారంభం అవుతుంది, అందుకే వ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు సూచించారు. శుక్రవారం ఎర్రగుంట్లలో డ్రై డే కార్యక్రమంలో భాగంగా క్రాంతి నగర్, ఎర్రగుంట్ల న్యూ కాలనీలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ మొదలైంది. కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని దోమల వలన నీటి వలన ఆహారం వలన జరిగే వ్యాధుల గురించి ప్రజలకు వివరించారు. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అనారోగ్య కారణాలు తెచ్చుకోవద్దని సూచించారు. మీ పిల్లలు పాఠశాలలకు వెళ్ళేటప్పుడు తాగునీటి బాటిల్ లో కాంచి వడబోసి చల్లార్చిన నీటిని మాత్రమే తీసుకొని పంపవలసినదిగా తల్లిదండ్రులను కోరారు.

### ఆర్ఎంపీల వద్దకు వెళ్లకండి..

మీకు ఏవైనా జ్వరాలు గానీ ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ఆర్ఎంపీలు దగ్గరికి పోకుండా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి చూపించుకోవాలన్నారు. ఎర్రగుంట్లలో అర్బన్, రూరల్ రెండు ఆసుపత్రులు ఉన్నాయని తెలియజేశారు. అందులో మీకు కావలసిన వైద్య పరీక్షలు కానీ, మందులు కానీ ఎటువంటి డబ్బులు లేకుండా ఉచితంగా అందిస్తారన్నారు. కాబట్టి అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులపై డబ్బులు వృధా చేసుకోకుండా ఖచ్చితంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని దాని వలన మీరందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రజలందరినీ ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకట రెడ్డి , కాజా మొహిద్దిన్ , అర్బన్ వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి , సూపర్వైజర్ ఓబులేసు ఏ ఎన్ ఎం లు , ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

KADAPA కడప జిల్లా

శనివారం 19 జూలై 2025

# ద్వితీయ వార్షిక రక్తదాన వారోత్సవాలు 315 మంది స్వచ్ఛందంగా రక్తదానం

## చైర్మన్ తారీక్ అలీ



**కడప సిటీ మేజర్‌న్యూస్:** కడప పట్టణంలోని కడప ఐటిఐ సర్కిల్ బాలాజీ నగర్ రోడ్ నెంబర్ 13 నెహ్రూ కేంద్ర యూత్ హాస్టల్ నందు కడప జిల్లా స్వచ్ఛంద సేవ సంస్థలు మరియు ఖాన్ కా రిష్తా చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో,రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టెప్ సీఈవో సాయి గ్రేస్,పైడి కాల్వ విజయ్ కుమార్ ఖాన్ కా రిష్తా చైర్మన్ యం.తారీఖ అలీ పాల్గొన్నారు.. అతిథులు సాయి గ్రేస్ మాట్లాడుతూ కడప జిల్లాలోని స్వచ్ఛంద సేవా సంస్థలు ఐక్యమతంతో కడప జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.. ప్రస్తుతం బ్లడ్ బ్యాంక్ నందు రక్త నిల్వలు చాలా తక్కువ ఆవశ్యకత ఉన్నాయని తెలిపారు.కావున 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్యకరంగా ఉన్నవారు స్వచ్ఛందంగా రక్తదానం చేయుటకు ముందుకు రావాలన్నారు.రక్తదానం చేయడం వల్ల పాత కణాలు పోయి కొత్త కణాలు రావడంతో ఎంతో ఆరోగ్యకరంగా ఉంటామని తెలియజేశారు.. ఖాన్ కా రిష్తా చైర్మన్ యం.తారీఖ అలీ మాట్లాడుతూ కడప జిల్లాలోని స్వచ్ఛంద సేవకులు వారం రోజులు పాటు నిర్వహించిన రక్తదాన శిబిరాల్లో ఇప్పటివరకు 315 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం చాలా సంతోషకరం అలాగే ఐకమత్యంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని కొనియాడారు అలాగే స్వచ్ఛంద సేవా ప్రతినిధులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జూటురు విజయ్ కుమార్, వి.శివశంకర్,పట్టుపోగుల సుబ్బారావు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం.



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్.** పోరుమామిళ్ల మండలంలోని పులివీడు పంచాయతీ పరిధిలోని ఎం పీ యు పి పాఠశాల నందు పనిచేస్తున్న బీరం రామకృష్ణారెడ్డి (బయాలజీ), పద్మలత (తెలుగు) మరియు జి సుమతి (హిందీ) లు బదిలీ అయ్యారు. వీరికి శుక్రవారం పులివీడు పంచాయతీ సర్పంచ్ తిమ్మారెడ్డి రఘునాథరెడ్డి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నాగపూర్ నిట్ కు గుడిపాడు శంకరాచార్య హై స్కూల్ విద్యార్థి ఎంపిక

– హర్షం వ్యక్తం చేసిన కరస్పాండెంట్ ములే రామ మోహన్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన శంకరాచార్య హై స్కూల్ పూర్వ విద్యార్థి వరి కూటి శ్రీశాంత్ రెడ్డి మహారాష్ట్రలోని నాగపూర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) కు ఎంపిక అయినట్లు శంకరాచార్య పాఠశాల కరెస్పాం డెంట్ మూలే రామ్మోహన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ వ్యాప్తంగా జరిగిన జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన కారణంగా విద్యార్థి మహారాష్ట్రలోని అత్యంత ప్రతిష్టాత్మక నాగపూర్ నిట్ కాలేజ్ లో ఇంజనీరింగ్ విద్య కోసం ఎంపికైనట్లు ఆయన తెలిపారు. విద్యార్థి ఈసీఈ బ్రాంచ్ కు ఎన్నిక కాబడ్డట్టు తెలియజేయడం జరిగింది.. గుడిపాడు గ్రామానికి చెందిన రైతు కుటుంబానికి చెందినటువంటి విద్యార్థి దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన సంస్థకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి,, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు, అభినందనలు తెలియజేశారు.

# జాతీయ డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా ర్యాలీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జాతీయ డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని టి బి రోడ్డు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అవగాహన మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశం లో వైద్యాధికారి డాక్టర్ నల్లబల్లి హిమబిందు పాల్గొని మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే అన్ని సచివాలయాల పరిధిలో పాటిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త లను వివరించారు. వారానికి ఒక సారి ఈ ఇళ్లలోని తొట్లు, కుండలు, బానలు, కూలర్లు శుభ్రం చేసుకోవాలని చెప్పారు. డెంగ్యూ, మలేరియా జ్వరాలకు సంబంధించిన రక్త పరీక్షలు జిల్లా ఆసుపత్రి, అర్బన్ పిహెచ్ సి లో ఉచితంగా చేస్తారని తెలిపారు. ఫ్రైడే డ్రైడే ప్రతి ఒక్కరు తప్పని సరిగా పాటించడం వల్ల ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొనడం తో మెరుగైన ఆరోగ్యం సమకూరుతుందని తెలిపారు. అనంతరం పురవీధుల్లో ర్యాలీ తిరగడం జరిగినది. ఈ కార్యక్రమం లో సబ్ యూనిట్ ఆఫీసర్ సాధు శ్రీనివాసులు, సి ఓ ఎం వి సుబ్బారెడ్డి, ఆశా లుతదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్లపై దాడి అమానుషం

డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి.




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో వైద్యులపై దాడి అమానుషం అని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.వైద్యులు రోగిని కావాలని చంపరని చివరి దశకు వచ్చినప్పుడు మానవత్వంతో వారిని వైద్య సహాయం అందిస్తామని పేర్కొన్నారు. పొరపాటున వారు మరణిస్తే డాక్టర్లపై దాడి చేసి ఆసుపత్రిని ధ్వంసం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. మహబూబ్ నగర్ లో చివరి దశలో లో ఉన్న క్యాన్సర్ పేషెంట్ ని అడ్మిట్ చేసి చనిపోయాక దాడి చేయడం సరికాదన్నారు. అలాగే గతంలో పోరుమామిళ్ల మండలం రామయ్య పల్లె రామయ్య అనే పేషెంటు గంట హాస్పిటల్ లో చేరి గుండె నొప్పితో చనిపోతే డాక్టర్ ఇచ్చిన ఇంజక్షన్ వల్ల చనిపోయాడని ఆసుపత్రి పై దాడి చేశారని గుర్తు చేశారు. పోస్టుమార్టం రిపోర్ట్ లో గుండె నొప్పితో చనిపోయాడని, ఇంజక్షన్ వల్ల కాదని రిపోర్టు వచ్చిందన్నారు. డాక్టర్లు ప్రతి ఒక్కరికి ప్రాణం పోసి కనిపించే దైవాలు అలాంటి వారిపై దాడులు చేస్తే ఏ ఒక్క వైద్యుడు సీరియస్ కేసులను స్వీకరించాలంటే ఆలోచన చేస్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ బాలకృష్ణారెడ్డి, డాక్టర్ కార్తీక్, డాక్టర్ మృదుల, డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ రంగారెడ్డి, డాక్టర్ జనార్ధన్ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

# మునిసిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు వైసీపీ మద్దతు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మునిసిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులు తమ హక్కుల కోసం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మెకు మునిసిపల్ చైర్మన్ భీమునపల్లి లక్ష్మి దేవి, మునిసిపల్ వైస్ చైర్మన్లు ఖాజా, పాతకోట బంగారు రెడ్డి, 28 వ వార్డు కౌన్సిలర్ పాతకోట వంశీధర్ రెడ్డి, వైయస్ఆర్‌పీ నాయకులు, కార్యకర్తలు మద్దతు తెలిపారు. కార్మికుల న్యాయ పరమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# మత్తు రహిత సమాజం నిర్మిద్దాం పట్టణ సీఐ చాంద్ బాషా

## యువతుల మత్తు అలవాటుతో రేపటి తల్లుల భవిష్యత్ ప్రశ్నార్థకం డాక్టర్ సుకన్య

## మాదక ద్రవ్యాల జోలికి వెళ్లొద్దు ప్రముఖ వ్యాఖ్యాత నాగేశ్వర్ రెడ్డి




**పులివెందుల మేజర్‌న్యూస్:** మత్తు రహిత సమాజ నిర్మాణానికి మనందరం కలిసికట్టుగా కృషి చేయవలసిన అవసరం ఉందని పట్టణ సీఐ చాంద్ బాషా పేర్కొన్నారు. పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు అధ్యక్షతన స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మరియు ఎన్ ఎస్ ఎస్ ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని లకు మాదక ద్రవ్యాల నిర్మూలన పై శుక్రవారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమం లో పట్టణ సీఐ చాంద్ బాషా మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో స్నేహం మాటున సరదాగా మత్తు అలవాటు తో నేటి యువత భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోంది అని ఇలాంటి తరుణం లో మనందరం కలిసికట్టుగా మత్తు రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సర్జన్ డాక్టర్ సుకన్య మాట్లాడుతూ ఈ తరం కొంతమంది యువతులు మత్తు పదార్థాల అలవాటు కారణం గా రేపటి తల్లులు అయ్యే సమయంలో అనేక సమస్యలు ఎదుర్కొంటూ ఉన్నారని, ఈ మత్తు పదార్థాలు అలవాటు ఉన్న వారి ఆరోగ్యం క్షీణించడం తద్వారా ఆ కుటుంబం ఆర్థికంగా వెనుక బాటు పడటం తో పాటు సమాజం లో గౌరవం కోల్పోవడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాఖ్యాత రొటేరియన్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమాజం లో గౌరవం గా ఉండాలంటే ప్రతి కుటుంబం లోనూ ఆరోగ్యం గా ఆనందం తో ఉండాలంటే మాదక ద్రవ్యాల జోలికి వెళ్లొద్దు అని అలాగే తోటి వారికి మత్తు పదార్థాల పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ బాల నారాయణ, ఉమెన్స్ సెల్ కో. ఆర్డినేటర్ విజయలక్ష్మి, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ లిఖిత, సృజన,సేవాసమితి సభ్యులు చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# చాముండేశ్వరి అమ్మవారికి శాకంబరీ అలంకరణ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో వున్న చాముండేశ్వరి అమ్మవారికి ఆషాడమాసం చివరి శుక్రవారం సందర్భంగా శాకంబరీ అలంకరణ నిర్వహిం చారు. ఈ సందర్భంగా అమ్మవారి మూల విరాట్టును పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో అలంకరించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# భారీగా 'గాలి వర్షం'

రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లు - తొలగించిన పోలీసులు

వేగవంతమైన స్పందనకు - శభాష్ పోలీస్ అంటున్న వాహనదారులు..



**వల్లూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కడప తాడిపత్రి జాతీయ రహదారి రోడ్డుపై వర్షం గాలికి పడిపోయిన పెద్ద చెట్లను తొలగించిన వల్లూరు పోలీసులు, గురువారం రాత్రి భారీ వర్షం మరియు బలమైన గాలులు రావడంతో మండల పరిధిలోని ఆయిల్ మిల్లిల సమీపంలో పెద్ద చెట్లు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో సమాచారం అందుకున్న వల్లూరు పోలీసులు జాతీయ రహదారి కాబట్టి ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా సంఘటన స్థలానికి చేరుకొని వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు కలవకుండా తక్షణమే చెట్లను తొలగించరు, వల్లూరు పోలీసుల వేగవంతమైన స్పందనకు శభాష్ పోలీస్ అంటూ వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు..

## నూతనంగా తాసిల్దార్ కార్తీక్‌ను సన్మానించిన తెలుగుదేశం నాయకులు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ కే కార్తీక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి దృశ్యాలువాతో సత్కరించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి, ముదుమాల పోలిరెడ్డి, యాలటూరు సాంబశివారెడ్డి, మల్లేపల్లి సర్పంచ్ నారాయణ యాదవ్ ,పూజా శివయ్య యాదవ్, నరసింహ గౌడ్, నాగయ్య యాదవ్, ఖాదర్ ,రామయ్య (మాజీ విలేకరి) వీరబ్రహ్మేంద్ర జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ ,బండి సుబ్బయ్య, ఇటుకుల ప్రసాద్.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

సబ్ యూనిట్ అధికారి:సిద్దయ్య



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** సింహాద్రిపురం మండలం పరిధిలోని కోవరంగుట్టపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని లోమాడ గ్రామంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో దోమల నివారణ కొరకు ఎ.సి.యం 5% ఇంటి లోపల పిచికారి చేయడమైనది. దోమల ఉత్పత్తి కేంద్రాలైన కాలువలు, నిల్వ నీటి గుంతలలో ఇంటి పరిసరాలలో ఉండే నీటి నిల్వలలో అబేట్ మందు పిచికారి చేయడం ద్వారా దోమల లార్వా నిర్మూలన చేపట్టారు.కాలువలలో నిలిచిన మట్టిని శుభ్రం చేసి, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకున్నారు.గ్రామ ప్రజలకు దోమకాటు ద్వారా వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ,ప్రతి కుటుంబం తన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటేనే దోమల వ్యాప్తిని అడ్డుకోవచ్చు. ప్రతి శుక్రవారం ఫ్రైడే - డ్రైడే' గా పాటించి, నీటి నిల్వలను తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఖాదర్ భాషా, హెల్త్ సూపర్ వైజర్ ఖలీల్ భాషా, హెల్త్ ఎడ్యుకేటర్ ప్రసన్న, యం.ఎల్.హెచ్.పి. రెడ్డమ్మ మరియు ఆశా కార్యకర్త గంగా భవాని, ప్రజలు పాల్గొన్నారు.

# తమ గుడి స్థలాన్ని గుడికే వదిలేయాలి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక మైదుకూరు రోడ్డు లోని పిఎన్ఆర్ ఎస్టేట్ లో చౌడేశ్వరి అమ్మవారి గుడి కి కేటాయించిన స్థలం గుడికే వదలాలని కాలనీ వాసులు, పిఎన్ఆర్ ఎస్టేట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, అమ్మవారి భక్తులు కోరారు. శుక్రవారం పిఎన్ఆర్ ఎస్టేట్స్ ఆవరణంలోని గుడి వద్ద వారు ఈ విషయమై మాట్లాడుతూ గత 31 సంవత్సరాల క్రితం 1994లో మాజీ ఎమ్మెల్యే మల్లెల రమణారెడ్డి కుమారుడు మురళీధర్ రెడ్డి సహకారంతో ప్రస్తుతం పిఎన్ఆర్ ఎస్టేట్ లో చౌడేశ్వరి అమ్మవారి గుడి ఏర్పాటు చేశారని, అప్పటి నుండి ఈ కాలనీ వాసులతో పాటు ఖాదరాబాద్, లింగాపురం, కొత్తపల్లి గ్రామాల నుండి భక్తులు ఈ అమ్మవారిని పూజిస్తున్నారని, పిఎన్ఆర్ ఎస్టేట్ పేరుతో ఈ కాలనీలో పిఎన్ఆర్ ఎస్టేట్ పేరుతో భూమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కర్నాటి మధుసూదన్ రెడ్డి వెంచర్లు ప్రారంభించిన సమయంలో కూడా గుడి వున్న ప్రాంతంలో దాదాపు 20 సెంట్లు గుడి కి కేటాయించారని వివరించారు. కాగా ప్రస్తుతం వీరు తాము కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ఆయన తండ్రి పుత్తా నరసింహా రెడ్డిని సంప్రదించామని చెబుతూ గుడి వెనుక, ప్రక్కన కమర్షియల్ రూములు ఏర్పాటు చేస్తామని తెలిపారన్నారు. ఇందుకు తాము ఒప్పుకోమని, తమ గుడి స్థలంలో వేరే నిర్మాణాలు జరపరాదని స్పష్టం



చేశారు. ఈ విషయం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డికి తెలిపామని, రానున్న సోమవారం స్పందన లో కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ విషయమై కొత్తపల్లి సర్పంచి కొనిరెడ్డి శివచంద్రారెడ్డికి వారు వినతిపత్రం అందజేశారు. ఆయన కూడా అమ్మవారి భక్తులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లాయర్ రామచంద్రారెడ్డి, పిఎన్ఆర్ ఎస్టేట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట సుబ్బారెడ్డి, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలి

బేడ,బుడగ జంగం జిల్లా అధ్యక్షుడు ధూపం రాజు



**కడప టౌన్ మేజర్‌న్యూస్:** కడప నగరంలోని పాత రియాజ్ థియేటర్ సమీపంలో లోహియా నగర్ క్రాస్ వద్ద అధికారులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి పాదచారులు, స్థానికుల ప్రాణాలు కాపాడాలని బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షుడు ధూపం రాజు అధికారులను కోరారు.శుక్రవారం లోహియా నగర్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఇదే ప్రాంతం లో కడప నుంచి పులివెందుల కు వెళ్ళే మార్గంలో స్పీడ్ బ్రేకర్లు గతంలో ఏర్పాటు చేయడంతో ప్రక్కనే ఉన్న పాఠశాల విద్యార్థులు, స్థానిక ప్రజలు నిదానంగా రోడ్డు దాటి సురక్షితంగా వెళుతున్నారని తెలిపారు.పులివెందుల నుంచి కడప బిల్టప్ వైపు వచ్చు భారీ వాహనాలు, ద్విచక్ర వాహనదారులు వేగంగా రావడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు.గతంలో అనేక మంది ప్రమాదాల బారినపడి తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు.ఈనెల 16 వ తేదీ స్థానిక లోహియా నగర్ కు చెందిన పుల్లయ్య అనే వృద్ధుడు రోడ్డు దాటుతుండగా ద్విచక్రవాహనంపై వచ్చిన ఓ యువకుడు వేగంగా వచ్చి ఢీకొట్టి వెళ్ళిపోయాడని తెలిపారు.తలకు బలమైన గాయం కావడంతో పాటు ప్రక్కటెముకలు విరిగాయని వైద్యులు చెప్పా రన్నారు. ప్రస్తుతం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా రన్నారు.ఈ ప్రాంతంలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు, చిత్తుకాగితాలు సేకరించేందుకు వెళ్ళే వారు అధికంగా ఉన్నారన్నారు.చిన్న పిల్లలు, వృద్ధులు స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం రోడ్డు దాటి లోహియా నగర్ లోకి రావాలంటే అవస్థలు పడుతున్నారన్నారు.కావున ఈ విషయమై అధికారులు పరిశీలించి, స్థానికుల విజ్ఞప్తి ని పరిగణనలోకి తీసుకుని స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు

## ఇంటింటికీ సుపరిపాలనలో తొలి అడుగు

- సంక్షేమ పథకాల అమలుపై కరపత్రాలు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** టిడిపి సీనియర్ నేత, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన ఘన విజయాలు, పేద ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా మహమ్మద్ షబ్బీర్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏపి సిఎం చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తోందని, ఏడాది పాలనలో ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా అడుగులు వేస్తోందన్నారు. ప్రజల నుంచి కూడా కూటమి ప్రభుత్వానికి ఆశీస్సులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగభూషణం, మాబుషరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీపీపిలో క్వార్టర్స్ కోసం రెండు యూనియన్ల మధ్య కోల్డ్ వార్

### రెండు యూనియన్లు వేరువేరుగా ఎస్ఈ సివిల్ కార్యాలయం వద్ద నిరసనలు

### సీనియార్టీ ప్రకారం క్వార్టర్స్ అలాట్మెంట్ చేయలేదంటూ నిరసనలు

### ఎట్టకేలకు కేటాయించిన ఆ గది రద్దు చేసిన అధికారులు

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** డాక్టర్ ఎంవిఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లోని అపార్ట్మెంట్ లోని క్వార్టర్స్ కేటాయింపు విషయంలో సీనియార్టీ పాటించ లేదని రెండు యూనియన్ల మధ్య కోల్డ్ వార్ జరిగింది .శుక్రవారం ఆ రెండు యూనియన్లు గది కేటాయింపు విషయంపై ఎస్ఈ (సివిల్) కార్యాలయం వద్ద వేరువేరుగా నిరసనలు చేపట్టారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఆర్టిపిపిలో ఇటీవల గత కొన్ని సంవత్సరాల కిందట నూతనంగా నిర్మించిన అపార్ట్మెంట్లో క్వార్టర్స్ ఉన్నాయి. అందులో ఏఎఫ్- 106 క్వార్టర్స్ సీనియార్టీ లేని వ్యక్తులకు కేటాయించడం జరిగింది. ఇది అధికారులు చేసిన తప్పిదం అంటూ కొందరు ఆ యూనియన్ చెందిన వ్యక్తికి సీనియార్టీ లేదంటే, మరో యూనియన్ వాదనకు దిగింది. దీంతో రెండు యూనియన్లు ఎస్ఈ సివిల్ కార్యాలయం వద్ద నిరసనలు చేపట్టాయి. ఎస్ఈ (సివిల్) కార్యాలయంలో రెండు యూనియన్లు సంబంధించిన నేతలతో ఎస్ఈ సివిల్ అధికారి చర్చలు చేపట్టారు. సీనియార్టీ ప్రకారం ఆ గదిని కేటాయించడం జరిగిందని తెలుసుకున్న అధికారి వెంటనే ఆ గదిని కేటాయించబడిన వ్యక్తికి రద్దు చేయడం జరిగింది. ఆర్టిపిపి కాలనీలో గదులు కేటాయింపు విషయంలో



చాలా అవకతవకలు ఉన్నట్లు కూడా పలువురు వాపోతున్నారు. బయట వ్యక్తులు కూడా ఆర్టీపిపి కాలనీలో గదుల్లో నివాసం ఉంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు పూర్తి విచారణ చేబడితే సీనియార్టీ జాబితాకు సంబంధించిన వారికి పూర్తిగా న్యాయం జరుగుతుందని పలువురు అంటున్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ ఫలితాల్లో కడపకు మూడవ స్థానం

## ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి

**కడప రూరల్ మేజర్‌న్యూస్:** స్వచ్ఛ సర్వేక్షన్ 20 24-25 ఫలితాల్లో దేశవ్యాప్తంగా 31వ స్థానం, రాష్ట్రవ్యాప్తంగా 3 వ స్థానం లో స్వచ్ఛ కడప గా నిలిచిందని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. ద్వారకా నగర్ లోని ఆమె నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సంవత్సర కాలంగా మన కడప, స్వచ్ఛ కడప కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు, సిబ్బంది తో కలిసి వారానికి రెండు డివిజన్లు ఎంచుకొని, మూడు డివిజన్లు పరిశీలించడంతో మూడవ స్థానం సాధించామని, కడపకు దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ ఉన్నాయని అయితే పరిశుభ్రత లేదని, పరిశుభ్రత దిశగా దృష్టి సారించాల్సి ఉందన్నారు. కేసి కాలువలో అపరిశుభ్రతలు తొలగింప చేస్తామని, 4 లక్షల టన్నుల చెత్తను గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిందని, గాంధీ జయంతి ముందుగా చెత్తను తొలగింప చేయాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. మరింత శుభ్రమైన, ఆరోగ్యకరమైన కడప గా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు తమ పాత్రను పోషించాలని చెప్పారు. కార్మికుల సమ్మె కారణంగా నీటి సమస్య తలెత్తుతుందని, ప్రజలకు అవసరం అయ్యే నీరు, విద్యుత్ సరఫరా చేసే కార్మికులను సమ్మె నుంచి మినహాయించి సమ్మె చేయాలని, ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. కడప అభివృద్ధికి ఐటిసి ఒప్పందం కుదుర్చుకుందని గుర్తు చేశారు. జీరో క్రైమ్ దిశగా



తీసుకువచ్చేందుకు కడప పూర్తిగా సీసీ కెమెరాల పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సి ఉందని, కొనుగోలుకు డాక్టర్లు ముందుకొచ్చి ఆర్థిక సాయం అందిస్తున్నారని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం మాట్లాడుతూ 90 ఆటోల ద్వారా ఇంటింటి చెత్తను సేకరిస్తున్నామని, మన కడప స్వచ్ఛ కడప కార్యక్రమం ద్వారా రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం సాధించిన కడపను వచ్చే ఏడాది మొదటి స్థానం సాధించే దిశగా ముందుకు వెళతామన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ

### శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉపాధ్యాయుల హాజరు పుస్తకాన్ని పరిశీలించి, లోటుపాట్లపై అనేక పిర్యాదులు వచ్చాయని, పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకోవాలని, లేనియెడల శాఖపరమైన చర్యలు తప్పవని ఆదేశించారు. అనంతరంభోజన సదుపాయం విద్యార్థులను కలసి ఉపాధ్యాయులు భోదిస్తున్న తీరును ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. భోజనం సరిగ్గా పెడుతున్నారా, చదువు బాగా చెపుతున్నార అని విద్యార్థులును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఆరోగ్యవంతమైన జీవనంతో పాటు నాణ్యమైన విద్యనందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న విద్యార్థితో మాట్లాడి అతని ఆరోగ్య సమస్యపై ఆరా తీశారు. కడప రిమ్స్ నందు చికిత్స చేయిస్తానని విద్యార్థికి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తూగుట్ల రాఘవ రెడ్డి , మైసూరా రెడ్డి, ముచ్చుమర్రి మహేష్. జ్ఞానేశ్వర్ నాయుడు, మల్లెల శ్రీను వీరభద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పై ధ్వజమెత్తిన జనసేన నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి అవినీతి, భూ కబ్జాలు గురించి మాట్లాడడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించి నట్లుగా ఉంది. అని మైదు కూరు నియోజక వర్గం జనసేన నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య అన్నారు .ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేనిది మైదు కూరు బలిజకుల స్తుల మీద ,నాయకుల మీద అమిత మైన ప్రేమ చూపిస్తూ మలో మాకు తగాదాలు సృష్టించే రాజకీయాలు మానుకో వాలని , నీ రాజకీయ చరిత్ర ఎప్పుడో భూస్థాపితం అయ్యింది అని, వయసు అయిపోయి మతి భ్రమించి మాట్లాడుతున్న నీకు, మైదుకూరు లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పినా కూడా సిగ్గులేని రాజకీయాలు చేయడం చూస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మంచి పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేస్తున్న వ్యక్తి సుధాకర్ యాదవ్ అని అన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు, మద్దూరు కృష్ణయ్య, రమణ, జయరాం, పాశం కొండయ్య, రామచంద్రుడు, ఉస్మాన్, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి వచ్చే వినతులను అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలి

### నీటి సరఫరా పంపు హౌస్‌లను త్వరగా మరమ్మతులు చేయండి..

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి..



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల ఆర్డిఓ కార్యాలయం వద్దకు ప్రజల నుండి వచ్చే వినేతులను త్వరితగతిన ప్రభుత్వ అధికారులు పూర్తి చేయాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో తో సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందుల నియోజకవర్గం లోని ఎర్రబెల్లి వద్ద ఉన్న ఇరిగేషన్ పంప్ హౌస్ సంబంధించిన మోటార్లను మరమ్మతులు చేసి పంటలకు నీటి సరఫరాకు ఎటువంటి అడ్డంకులు లేకుండా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ ఈ ఈ మధుసూదన్ రెడ్డి తో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు చర్చించడం జరిగింది. అనంతరం ఆర్డీవో కార్యాలయం వచ్చు సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆర్డిఓ కి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తుగుట్ల రాఘవ, మైసూరా రెడ్డి వీరభద్రారెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శాకంబరి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గాదేవి అమ్మవారు..!

### వివిధ రకాల కూరగాయలతో అమ్మవారి అలంకరణ ..



**బద్వేల్ మేజర్‌న్యూస్:** శాకంబరి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన బద్వేల్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో వెలసి ఉన్న దుర్గాదేవి దేవ స్థానం నందుదుర్గాదేవి అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని ప్రత్యేక ముగా అలంకరించి శాకంబరీ దేవిగా భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. ఆషాడ మాసం నాలుగోవ శుక్రవారం సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో దుర్గాదేవి అమ్మవారిని సూర్యోదయ పూర్వం దుర్గాదేవి అమ్మవారికి ఆలయ అర్చకుడు ప్రదీప్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో అమ్మవారికి నవ గంగా నదుల ద్వారా తెప్పించిన జలాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ఆషాడ మాసంలో ఎంతో ప్రీతికరమైన శ్రీ శాకాంబరీ దేవి గా అలంకరించడం కొరకు వేలాది కేజీల కూరగాయలను తెప్పించి అమ్మవారికి మణిహారముల అలంకరించి ఆలయ ప్రాంగణమంతా పచ్చని తోరణాల మధ్య కూరగా యలను అలంకరించి భక్తులకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని ఆలయ పురోహితులు ప్రదీప్ కుమార్ ప్రతి సంవత్సరముఆనవాయితీ ప్రకాం ముచస్తుం దన్నారు. ఆషాడ మాసంలో శాకంబరి అలంకారంలోదుర్గమ్మ దర్శనం చేసుకున్న ప్రతి భక్తుడు ఇంట సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందుతారు అన్నారు. అనంతరం శుక్రవారం కావడంతో మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.తమ కుటుంబం సుఖ సంతోషాలతో ఉండేలా ప్రసాదించాలని అమ్మవారి సన్నిధిలో అభివృద్ధి కమిటీ వారు ఏర్పాటు చేసిన కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతోఅమ్మవారికి కుంకుమపూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలు పంపిణీ ఆషాడ మాసంలోఅమ్మవారిని శ్రీ శాకాంబరి అలంకారములో దర్శన భాగ్యం కల్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు భక్తులు ధన్యవాదాలు తెలిపారు.

# అనుమతి లేని లేఔట్లలో ప్రజలు ఎవరు ప్లాట్లు కొనవద్దు

### భవన యజమానులు ప్లాన్ ప్రకారమే నిర్మాణ పనులు చేపట్టాలి - స్వీయ ధృవీకరణ పథకము సులువుగా ఇంటి నిర్మాణాల అనుమతులు - పురపాలక కమిషనర్ రాముడు

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పురపాలక కార్యాలయము లో కమిషనర్ రాముడు ఆధ్వర్యంలో బిల్డర్లు, ఎల్టిపిలు మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బందితో పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ నందు టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో ప్రభుత్వము ఇటీవల జారి చేసిన భవన నిర్మాణ అనుమతుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలు గురించి మరియు స్వీయ ధృవీకరణ పథకము ద్వారా అతి సులువుగా ఇంటి నిర్మాణాల అనుమతులు పొందవచ్చునని, మున్సిపాలిటీ లో లైసెన్స్ కలిగిన సాంకే తిక నిపుణుల ను కలిస్తే పని పూర్తయి నట్లేనని, కార్యాలయల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన అవసరం లేదని, ఇల్లు/భవనం నిర్మించాలనుకుంటున్న ఖాళీ స్థలం ఫొటో, దస్తావేజులు, వాటి లింక్ డాక్యు మెంట్లు, ఈసీ, ఖాళీ స్థలానికి చెల్లిస్తున్న పన్ను రసీదు ఇలా ఎల్టిపిలు అడిగిన వివరాలు, దస్తావేజులు అందించి, వాటిపై సంతకాలు చేసి, ఫీజులు చెల్లిస్తే డి పి ఎం ఎస్ పోర్టల్ నందు భవన నిర్మాణ అనుమతులు మంజూరు కాబడతాయి, కాని భవన యజమానులు ప్లాన్ ప్రకారమే నిర్మాణ పనులు చేపట్టాలని, ఉల్లంఘనలు చేపట్టిన భవన యజమానుల పై మరియు పట్టణ పరిధిలో ఏవరైన అనుమతి ఏందకనే భవన నిర్మాణం చేపట్టిన యెడల వారు చట్టప్రకారం 1965




శిక్షార్హులు మరియు అనుమతి లేని లేఔట్లలో ప్రజలు ఎవరు ప్లాట్లు కొనవద్దని, అట్టి కొన్న ప్లాట్లకు ఇంటి నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవని మరియు అట్టి అనాధారిక లేఔట్లలోఎటువంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయబడవని మీ పత్రిక ద్వారా ప్రజలకు తెలుపగలరని కోరడమయినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విభిన్న ప్రతిభావంతులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**కడప ఎడ్యుకేషన్(మేజర్‌న్యూస్):** విభిన్న ప్రతిభావంతులు (దివ్యాం గుల) విద్యార్థులు జాతీయ ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకో వాలని వైఎస్సార్ కడప జిల్లా వృద్ధులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఆర్ వి కృష్ణ కిశోర్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు .2025-26 విద్యా సంవత్సరానికి గాను, జిల్లాలోని పాఠశాలలు కళాశాలల్లో చదువు చున్న విభిన్న ప్రతిభా వంతులైన (దివ్యాంగులు) విద్యా ర్థుల నుండి జాతీయ ప్రీ-మెట్రిక్ (9,10వ తరగ తులు) పోస్ట్ మెట్రిక్ (ఇంటర్‌అం తకుపైన చదివే విద్యార్థులు) ఉపకార వేతనాల దరఖాస్తులు ఆహ్వానించబ డుచున్నాయని అన్నారు. అర్హత గల విద్యార్థులు [సర్ స్పిక్కర్స్ లింక్ రిమూవ్] వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు అర్హులైన విద్యార్థులు సంబంధిత దరఖాస్తులను నిర్ణీత గడువులోగా దాఖలు చేయాలని సూచించారు ప్రీ-మెట్రిక్ దరఖాస్తుల చివరి తేది ఆగస్టు 31వరకు ఉందని చెప్పారు పోస్ట్-మెట్రిక్ దరఖాస్తులకు చివరి తేది అక్టోబర్ 31 వరకు ఉంటుం దని చెప్పారు కావున, జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులైన (దివ్యాం గులు) విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని లబ్ధి పొందగల రని తెలియజేశారు

## ప్రభుత్వ కార్యాలయాల్లో డీసిఎం ఫోటో ఉండాలి

### - జనసేన నేత దాసరి రవిశంకర్



**చక్రాయపేట మేజర్‌న్యూస్:** ప్రభుత్వ కార్యాలయాల్లో ఏపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఫోటో తప్పనిసరి ఉండేలా చర్యలు తీసుకోవాలని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం గండి క్షేత్రంలోని ఆలయ కార్యాలయంలో డీసిఎం ఫోటో ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏపి సిఎం చంద్రబాబు ఫోటో తో పాటు ఏపి డీసిఎం పవన్ కళ్యాణ్ ఫోటో కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని గత రెండు రోజుల క్రితం పాలక మండలి ఛైర్మన్, ఆలయ ఇఓకు విజ్ఞప్తి చేశామన్నారు. దీంతో వారు స్పందించారని, ఆలయ కార్యాలయంలో ఏపి సిఎం ఫోటో తో పాటు, డీసిఎం ఫోటోను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రావణ మాస ఉత్సవాలకు సంబంధించి కరపత్రాలు, బుక్ లెట్ లో డీసిఎం ఫోటో లేకపోవడం జనసేన సైనికుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉందని మండిపడ్డారు. వీటిలో డీసిఎం ఫోటో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

## సత్యసాయి బాబా రథోత్సవం

### - సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా ఉత్సవాలు




**వేంపల్లె మేజర్‌న్యూస్:** పుట్టపర్తి సత్య సాయి సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా ప్రేమ వాహిని రథోత్సవాన్ని నిర్వహించారు. గండిరోడ్డు నుండి షిర్డీ సాయి బాబా మందిరం వరకు ఈ రథోత్స వం కొనసాగింది. పెద్ద ఎత్తున మహిళలు హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి బాబా సేవా సమితి జిల్లా అధ్యక్షుడు శరత్ బాబు, కన్వీనర్ సాయినాథ్, సభ్యులు గోవర్ధన్, శివరంజని, నాగసుధా, రాధాకృష్ణ, శివ కిరణ్, శంకరయ్య, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

### - విద్యుత్ శాఖ ఏఈఈ రాజ్ కుమార్

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** నేడు దువ్వూరు మండల పరది లోని అన్ని విద్యుత్ సబ్స్టేషన్లలో విద్యుత్ ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం2.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడినని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు అంతరాయం గురించి తెలియజేస్తూ విద్యుత్ లైన్లు మరమ్మతుల కారణంగా మూడో శనివారము ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును అని ఏఈ తెలిపారు. అందుకు వినియోగదారులు సహకరించాలని మండల విద్యుత్తు అసిస్టెంట్ ఇంజనీర్ వీరారెడ్డి తెలిపారు.

# ఎగదోసే వేగం, పడదోసే ప్రాణం

### కడప నగరంలో హడలెత్తిస్తున్న డ్రైవింగ్లు - రోడ్డెక్కితే భయం భయం - నిర్లక్ష్య ధోరణితో పోలీసులు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** కడప నగరంలో వాహనంతో రోడ్డెక్కితే క్షేమంగా ఇంటికి తిరిగి వస్తామన్న నమ్మకం లేదు, ఎటువైపు నుంచి ఏ వాహనం ఢీ కొంటుందో అని ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిందే, మనం ఎంత జాగ్రత్తగా ఉన్న ఎదుటి వ్యక్తి అజాగ్రత్త ప్రమాదానికి కారణం అవుతుంది రోడ్డు రద్దీగా ఉన్న,, ఖాళీగా ఉన్న,,, అతివేగంతో ద్విచక్ర వాహనాలు దూసుకుపోతుంటాయి కార్లను అడ్డదిడ్డంగా నడుపుతున్నారు, అసలే చాలీ చాలని రోడ్లు, నిర్లక్ష్య డ్రైవింగ్ తోడై కడప నగరంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి,

### నిర్లక్ష్యంగా నడపడంతోనే అనర్థాలు :

ఇటీవల కాలంలో చోటు చేసుకున్న ప్రమాదాలు అధికంగా ద్విచక్ర వాహనాల కారణంగా జరుగుతున్నాయి, ఆ తర్వాత భారీ వాహనాల వల్ల సంభవిస్తున్నాయి, పోలీసులు తనిఖీలు చేసినప్పుడు మాత్రమే జరిమానాలు విధిస్తారు, మిగిలిన సమయాలలో ఎవ్వరు పట్టించుకోరు అన్న ధీమా వాహనదారుల్లో నెలకొంటుంది, నగరం చుట్టుపక్కల నగర వీధుల్లో యువకులు బైక్ రేసులు, రేస్ డ్రైవింగ్, పొగ గొట్టాల ద్వారా అధిక శబ్దాలు వంటి విన్యాసాలు చేస్తున్నారు, వీటికి అలంకానుపల్లె రింగ్ రోడ్డు, కలెక్టర్ ఆఫీస్ నుండి రిమ్స్ కు వెళ్లే రోడ్డు, అప్సర థియేటర్ నుండి వైజాగ్ వెళ్లే రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు, ట్యాంక్ బండ్ రోడ్డు, వేదికలవుతున్నాయి, చాలామంది నిర్ణీత వయసు లేకుండా వాహనాలను నడుపుతున్నారు, ఎక్కువగా పది సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వయసు గల పిల్లలు పెద్ద పెద్ద శబ్దాలు చేసుకుంటూ వాహనాలు నడుపుతున్నారు, డ్రైవింగ్ లైసెన్సులు అసలు ఉండడం లేదు, సైడ్ స్టాండ్ అలాగే ఉంచి బుల్లెట్ వాహనాలకు సైలెన్సర్లను తొలగించి పెద్ద శబ్దంతో ప్రమాదకరంగా వాహనాలు నడుపుతున్నారు,

### పరిమితికి మించి వేగం దాటేస్తున్నారు

యువకులు వాహనం ఎక్కిన వెంటనే అధిక వేగంతో దూసుకుపోతున్నారు ఈ తరుణంలో రోడ్డుపైకి వృద్ధులు, పెద్దలు, చిన్నపిల్లలు అవసర నిమిత్తం రోడు పైకి రావాలంటే భయపడుతున్నారు, ఏ సందులో నుంచి వాహనం వస్తుందా అన్న భయంతో ముందుకెళ్తున్నారు, సాధారణంగా నగర పరిధిలో ద్విచక్ర వాహనము 40 కిలోమీటర్ల వేగం వరకు వెళ్లవచ్చు అయితే వేగపరి మితిని మించి వాహనదారులు నగరంలో 80 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తున్నారు, అధిక స్పీడుతో వెళుతున్న వాహనదారులపై పోలీ సులు ఇప్పటికైనా కన్నేసి వారిని పట్టుకుని శిక్ష విధించాలని నగరవాసులు కోరుతున్నారు,

## విజనరీ సిఎం చంద్రబాబు

### - కన్వీనర్ రామమునిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాభివృద్ధికి అహర్నిశలు శ్రమించే ఏకైక విజనరీ కలిగిన సిఎం చంద్రబాబు అని వేంపల్లె మండల టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలోని పలు ప్రాంతాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా గడిచిన ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించారు. పేద ప్రజల అభ్యున్నతికి టిడిపి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, అలాగే నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు, అభివృద్ధికి ఇంఛార్జి బిటెక్ రవి కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలకృష్ణారెడ్డి, మహమ్మద్, డక్కారమేష్, మడక శ్రీను, జబిబుల్లా, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు పరిరక్షించడంలో అధికారులువిఫలం..!

### - ఆర్భాటపు ప్రకటనలు తప్ప ప్రభుత్వ భూముల పరిరక్షణలో చర్యలు శూన్యం - - గత వైసిపి ప్రభుత్వం లో భూ బకాసురుల ఆధీనంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు.. - అవి స్వాధీనపరచుకొని ఇంటి స్థలం లేని నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేయాలి.. - సిపిఐ ఎంఎల్ లేబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బంగారురావు విమర్శ ..



**బద్వేల్ (గోపవరం) మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ భూములు పరిరక్షించడంలో అధికారులువిఫలం అయ్యారని ఆర్భాటపు ప్రకటనలు తప్ప ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారులుచర్యలు చేపట్టడంలోశూన్యం అని సిపిఐ ఎంఎల్ లేబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బంగారురావు గోపవరం మండలంసర్వే నెంబరు 1557 పై శ్వేత పత్రం విడుదల చేసి రెవిన్యూ అధికారులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి- లిబరేషన్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గోపవరం మండలంలోని సెంచరీ పరిశ్రమ పక్కనే ఉన్న 15 57 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ భూమిని స్థానిక బద్వేల్ నియోజకవర్గ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల ప్రచారం సందర్భంగా వైసీపీ ప్రభుత్వం హయాంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయని, వేలాది ఎకరాలు ఫ్రీ హోల్డ్ భూములు అక్రమ ఆన్లైన్ చేయించుకున్నారని విమర్శలు గుప్పిస్తూ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తామని కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను ప్రభుత్వ స్వాధీనం చేసుకుని గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు చొప్పున అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేస్తానని మాయ మాటలు చెప్పి నేటికి అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా అక్కడక్కడ కంటి తుడుపు చర్యలు మినహా సాధించింది ఏమీలేదని వారు ఘాటుగా విమర్శించారు. బద్వేలు నియోజకవర్గంలో ఒకవైపు నిజమైన అర్హులైన పేదలకు ఎక్కడ జానెడు ఖాళీ స్థలం లేదన్నట్లుగా కొండతిప్పలమీద ఇంటి స్థలాలు కేటాయించారని, మరోవైపు 30 వేల ఎకరాల పైబడి ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతుల్లో ఉన్నాయని చెప్పడం రెవిన్యూ అధికారులు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారో అందరికీ అర్థం అవుతున్నదని వారు విమర్శించారు. కొండతిప్పల మీదికి తాము ఎక్కలేము మహాప్రభో అంటూ బద్వేల్ పట్టణంలోని సుమారు వెయ్యి మంది పైబడి లబ్ధిదారులు తమ పట్టాలను ఆయా సచివాలయాలలో తిరిగి ఇచ్చేసారని మరియు సెంచరీ పరిశ్రమలో ఉపాధి కోసం వచ్చిన గోపవరం మండలం బద్వేల్ పట్టణంలోని అర్హులైన వారందరికీ సర్వేనెంబర్ 15 57 లోని 15 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రాజెక్టు కాలనీ కోఆపరేటివ్ సొసైటీ భూములను ఏపీఐఐసీ కి కేటాయించి భూములు కోల్పోయిన లబ్ధిదారులకు ప్రత్యామ్నాయంగా కేటాయించిన భూములలో చాలా అవకతవకలు జరిగాయని, చాలామంది బినామీ పేర్లతో భూములు పొందినట్లు సమాచారం ఉన్నదని దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి బినామీలను గుర్తించి వారిపై మరియు వారికి సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలను తీసుకుని తక్షణమే బినామీ భూములను స్వాధీనం చేసుకోవాలని లేని పక్షంలో లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు సంగటి చంద్రశేఖర్, బద్వేల్ నియోజకవర్గ కార్యదర్శి చంద్రమోహన్ రాజు జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య అనిల్ మరియు నియోజకవర్గ కమిటీ సభ్యులు బాబు, విజయరావు, చంగల్ రాయుడు నారాయణ జయరామరాజు చంద్రపాల్ గంట మహబూబ్ బాషా జయపాల్ పాండు పార్టీ నాయకులు గుర్రప్ప సామ్సన్ దైవధీనం పోలయ్య సామ్యేలు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌కు ఆహ్వానం

### వైవియు వీసీ అల్లం శ్రీనివాసరావు వెల్లడి



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** యోగి వేమన విశ్వవిద్యాలయం 11, 12,13,14 వ కాన్వకేషన్ నిర్వహణ కోసం అనుమతి ఇవ్వాలని, అలానే తమరు కులపతి హెూదాలో హాజరుకావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, వైవియు చాన్సిలర్ ఎస్. అబ్దుల్ నజీర్ ను విశ్వవిద్యాలయ ఇంచార్జీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు కలిసి విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని రాజభవన్ లో వై.వి.యు. వీసీ రాష్ట్ర గవర్నర్‌ను కలిశారు. పూల మొక్కను అందజేసి దృశ్శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైయస్సార్ కడప జిల్లాలోని యోగివేమన విశ్వ విద్యాలయం గురించి గవర్నర్ కు వివరించారు. గవర్నర్ స్పందిస్తూ ఆగస్టు చివరి వారంలో లేదా సెప్టెంబర్ మొదటి వారంలో కాన్వకేషన్ నిర్వహించుకోవాలని ఆయా తేదీల వివరాలు తమ కార్యాలయానికి తెలియజే యాలని ఉపకులపతికి ఆదేశాలు ఇచ్చారు. తప్పక హాజరవుతానని తెలిపారని వై.వి.యు. వీ.సీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు తెలిపారు. ఉపకులపతి వెంట విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కె.ఎస్వీ. కృష్ణారావు ఉన్నారు.

# నేడు జగదీష్ న్యూరో కేర్‌లో ఉచిత వైద్య శిబిరం

### జె.ఎన్.సి. ఎండి డాక్టర్ డి.జగదీశ్వర్ రెడ్డి

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప నగరంలోని జగదీష్ న్యూరో కేర్ లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ డి.జగదీశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ సీనియర్ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ పి. క్రాంతి కుమార్ రెడ్డి శిబిరానికి విచ్చేసే వారిని ఉచితంగా పరీక్షించి తగు సలహాలు, సూచనలు అందిస్తారని తెలిపారు. జ్వరాలు,బిపి, షుగర్, థైరాయిడ్, ఆస్తమా, కామెర్లు, గుండె జబ్బు, కిడ్నీ సమస్యలు తదితర వ్యాధులకు ఉచితంగా చస్తారని తెలిపారు. అలాగే షుగర్ పరీక్ష ఉచితంగా చేస్తారని తెలిపారు. డాక్టర్ సూచించిన ఇతర వైద్య పరీక్షలపై 50 శాతం తగ్గింపు ఇస్తారని తెలిపారు. అదేవిధంగా రూ 150 కే థైరాయిడ్ పరీక్షలు చేస్తారన్నారు. జూలై 1 వ తేదీ నుంచి జగదీష్ న్యూరో కేర్ లో వివిధ అనారోగ్య సమస్యలతో అడ్మిట్ అయిన సీనియర్ సిటిజన్స్ కు, సైనికుల కుటుంబాలకు, తెల్ల రేషన్ కార్డుదారులకు బెడ్ చార్జీలపై 25 శాతం తగ్గింపు ఇస్తున్నట్లు వివరించారు. తమ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను,రాయితీలను ఉమ్మడి కడప జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత అపాయింట్మెంట్ కొరకు జగదీష్ న్యూరో కేర్, సెల్ నెంబర్ 9347543717 ను సంప్రదించాలని వారు కోరారు.౦

# యుటిఎఫ్‌లో చేరిన శేషగిరిరావు

### ఒక ఉపాధ్యాయ సంఘంలో జిల్లా నేతగా పనిచేస్తున్న పసుపుల శేషగిరిరావు యుటిఎఫ్ లో చేరారు.




**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** శుక్రవారం సాయంత్రం కడపలోని యుటిఎఫ్ భవన్ లో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు ల ఆధ్వర్యంలో పసుపుల శేషగిరి యుటిఎఫ్ లో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మీ రాజా, మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ శేషగిరిరావు విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తి అని పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఉపాధ్యాయ సంఘ నాయకునిగా, ఉపాధ్యాయ సంక్షేమానికి పాటుపడ్డాడన్నారు. ఉపాధ్యాయ సంఘం నాయకునిగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికే పరిమితం కాకుండా పలు సామాజిక కార్యక్రమాల్లో పాలు పంచుకున్నారన్నారు. ఉపాధ్యాయ సమస్యల పట్ల మంచి అవగాహన, ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించే శేషగిరి రావు యుటిఎఫ్ లో చేరడం మంచి పరిణామన్నారు. ఆయన చేరికతో యుటిఎఫ్ మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తుండటంతో సంఘం సిద్ధాంతాలకు ఆకర్షితుడనై యుటిఎఫ్ లో చేరానన్నారు. యుటిఎఫ్ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# బోయ, వాల్మీకిలను ఎస్టీలో చేర్చే ప్రతిపాదనను ఉపసంహరించాలి

### గిరిజన ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి శివశంకర్



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో బోయ, వాల్మీకి సముదాయాలను షెడ్యూల్డ్ ట్రైబ్స్ జాబితాలో చేర్చే ప్రతిపాదనపై తీవ్ర అభ్యంతరకరం వ్యక్తం చేస్తున్నామని గిరిజన ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి సొరకాయల శివశంకర్ తెలిపారు. శుక్రవారం నగరంలోని గిరిజన ఐక్య వేదిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం బిసి ఏ శ్రేణిలో ఉన్న బోయ, వాల్మీకి సముదాయాలను ఆంధ్రప్రదేశ్ ఎస్టీ జాబితాలో చేర్చే ప్రతిపాదనను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు.ఇది ఆమోదం యోగ్యం కాదని, పైగా రాజ్యాంగం, సామాజిక న్యాయం, ఆదివాసీ హక్కుల పట్ల తీవ్ర అవమానం అన్నారు. ఈ నిర్ణయం నిజమైన ఆదివాసీల జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. రాజ్యాంగ, చట్టపరమైన అర్హతలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం సమంజసం కాదన్నారు. భారత రాజ్యాంగం 342వ ఆర్టికల్ ప్రకారం, ఏదైనా జాతిని ఎస్టీ గా గుర్తించడానికి రాష్ట్ర గవర్నర్ తో సంప్రదించిన తర్వాత మాత్రమే రాష్ట్రపతి ఆ ప్రకటన చేస్తారన్నారు. తదనంతరం ఏ మార్పు అయినా పార్లమెంటు చట్టం ద్వారా మాత్రమే అమలులోకి రావాలన్నారు. 1965లో లోకూర్ కమిటీ పేర్కొన్న అర్హతల ప్రకారం ఎస్టీ గా పరిగణించడానికి ప్రధాన ప్రమాణాలు ప్రాచీన జీవన శైలులు, అటవీ ఆధారిత జీవితం, వేట తదితరాలు ఉంటాయని తెలిపారు. ప్రత్యేక సంస్కృతి, భాష, ఆచారాలు, భౌగోళిక, సామాజిక వేరుపాటు, ఆర్థిక వెనుకబాటు అంశాలు కూడా ఉంటాయన్నారు. చరిత్రలో ఈ సమాజాలకు గిరిజన మూలాలు ఉన్నప్పటికీ, ప్రస్తుతం బోయా వాల్మీకీలు ముఖ్యంగా రాయలసీమ పట్టణ ప్రాంతాల్లో సమాజంతో కలిసి జీవిస్తున్నారని చెప్పారు. కావున ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ మరో మణిపూర్ లా కాకుండా చూడాలని, తాను ఇందుకు నిరసనగా శాంతియుత పోరాటాలు కొనసాస్తున్నట్లు వారు తెలిపారు.

# బి. కోడూరు మండలంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం..!

### ప్రజలను ఇబ్బంది పెట్టే అవినీతి అధికారులను మా ప్రభుత్వం వచ్చిన వెంటనే వారిపై చర్యలు తీసుకుంటాం.

### బద్వేల్ ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా..



బద్వేల్ (బి కోడూర్), మేజర్ న్యూస్: బద్వేలు నియోజకవర్గంలోని బి. కోడూరు మండలం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ , రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు అనంతరం వారి ఆధ్వర్యంలో చంద్రబాబూ స్ మేనిఫెస్టో "%=% కోడ్ పోస్టర్"ఆవిష్కరించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది డబ్బులు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారు…ఆడబిడ్డ నిది పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు ఇస్తామని ప్రజలను మోసం చేశారు. దీపం పథకం కిందసంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని సంవత్సరం దాటిన కూడా మూడు సిలిండర్లు ఇవ్వలేని పరిస్థితిలో కూటమి ప్రభుత్వం ఉన్నది అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వంఅధికారంలో ఉన్నపుడు పార్టీ బేధాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అలాగే పేద కుటుంబాలకు ఇంటి పట్టాలు పంపిణీ చేశామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలను అవినీతి అధికారులు ఇబ్బందులు పెడుతున్నారు.. అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదు. మళ్ళీ మేము అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి అధికారులందరిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటాము అని హెచ్చరించారు.బాబు షూరిటీ మోసం గ్యారంటీ" సమావేశాలు బి కోడూరు మండలములోని అన్ని గ్రామాల నందు ఏర్పాటు చేయాలని గ్రామ గ్రామానికి ప్రచారం చేయాలని అలాగే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన వైఎస్ జగన్ గారి విజయం కోసం రాబోవు ఎన్నికల్లో వైయస్ ఆర్ సీపీ గెలుపు కొరకూ ప్రతి ఒక్కరూ సమష్టిగా పని చేద్దామని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ఎంపీపీ చెన్నమ్మ, జడ్పిటిసి దావీదు, సింగల్ విండో చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ పార్టీ మండల కన్వీనర్ యోగానంద రెడ్డి, జిల్లాఅనుబంధ భాగాల నాయకులు లక్ష్మీ నరసారెడ్డి, రాజీవ్ భాష, పార్టీ నాయకులు కార్యకర్తలు మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానం అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్

### ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** 2003 డిస్సీ ఉపాధ్యాయ ఫోరమ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు వై ఎస్ ఆర్ కడప జిల్లా ల కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా కన్వీనర్ గుజ్జల తిరుపాల్ అధ్యక్షతన శాంతియుత నిరసన కార్యక్రమం శుక్రవారం ధర్నా చేయడం జరిగిందని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రము లో దాదాపు 10892 ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం 03-03- 2023 సంవత్సరం లో ఇచ్చిన మెమో 57 ద్వారా పాత పింఛన్ విధానం అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంతో న్యాయబద్ధమైన ధర్మంగా ఇవ్వాల్సిన ఉద్యోగ ఉపాధ్యాయులకు 1.9.2004 ముందు నియామకం పొందిన వారికి పాత పెన్షన్ విధానాన్ని దేశంలో దాదాపు 16 రాష్ట్రాలు ఇంప్లిమెంట్ చేశాయి మరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అమలుపరిచి మా కుటుంబాలకు న్యాయం చేయాలని జిల్లా కన్వీనర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాబోయే కాలంలో ఈ ఉద్యమాన్ని శాంతియుత నిరసన ద్వారా రాష్ట్ర శాఖ ఇచ్చే పిలుపుమేరకు వచ్చే మాసంలో ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమాన్ని తెలియజేసి ప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దలందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లక్మీ మా అందరి యొక్క ఘోష ఆవేదన మీరు విని న్యాయం చేస్తారని నమ్మకంతో దాదాపు 13 నెలలు కాలం ఎదురు చూశాం కానీ స్పందన లేకపోవడంతో మేము ఈరోజు శాంతియుత నిరసన ద్వారా మీకు తెలియజేస్తున్నామన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో కావేటి ఉదయ్ భాస్కర్, కురుకూటి సుధాకర్, మిద్దె ప్రవీణ్ కిరణ్, కె. వీర ప్రతాప్, బండి. నాగేశ్వర్ రెడ్డి, కె. సునీత, కె. శోభారాణి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటంలో జగన్మోహన్ రెడ్డికి అండగా సతీష్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి అండగా సతీష్ రెడ్డి పనిచేస్తున్నారని, చంద్రబాబు నాయుడు పులివెందుల ప్రాంత అభివృద్ధిపై కనపర్చిన వివక్షతను సహించలేకనే వైకాపా ప్రముఖులు పేర్కొన్నారు. వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి పై ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి చేసిన విమర్శలపై పులివెందుల వైకాపా నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం కొద్ది రోజులు ఓపిక పడితే ఎవ్వరి స్థాయి ఏంటో ఈ సారి ప్రజలే నిర్ణయిస్తారని, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో అవినాష్ రెడ్డి చొరవతో పాడా నిధులతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ప్రతి ఎకరాకు సాగు నీరు అందించారని, గత ప్రభుత్వం లో ట్రాన్స్ఫార్మర్ కాలిపోయి చెరువులు పూర్తిగా ఎండిపోయిన పరిస్థితి నెలకొనలేదని, చిత్తశుద్ధి ఉంటే వెంటనే రైతులకు న్యాయం చేయాలని, కేవలం వైసీపీ సానుభూతి పరులుగా ఉంటూ, గత ఎన్నికల్లో వైసీపీ కి ఓట్లు వేసినందుకు సామాన్య జనాన్ని అక్రమంగా హత్యాయత్నం కేసు లో ఇరికించాలని చూసి, కోర్టు చివాట్లు పెట్టేసరికి ఇప్పుడు అదే ప్రజలకు కంటి తుడుపు మాటలు చెప్తున్నారని, పట్టభద్ర ఎమ్మెల్సీ గా ఉన్న రాంగోపాల్ రెడ్డి మరియు కూటమి నాయకులు ఈ రోజు రాయలసీమ ప్రాంతం లో నిరుద్యోగులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వారందరికీ తక్షణమే నిరుద్యోగ భృతి వచ్చేలా చేయాలన్నారు, పులివెందుల ప్రాంతం నుంచి ఎన్నికయిన మీరు పులివెందుల ప్రాంతం లో ఉన్న వైద్యకళాశాల సీట్లు భర్తీ ప్రయత్నం చేయాలని, అదేవిధంగా ఈ కూటమి ప్రభుత్వం లో గత కొన్ని నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నమెడికల్ కళాశాల ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు తక్షణమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు మండల ఉపాధ్యక్షులు విశ్వనాథ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిశోర్, కో ఆప్షన్ చంద్రమౌళి, బిసి జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నియోజక వర్గ బిసి విభాగం అధ్యక్షులు కార్తీక్, చక్రాయపేట యువజన విభాగం నాయకులు రామాంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.